**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 62 | మంగళవారం, అక్టోబర్ 1, 2024 | ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు భావోద్వేగం

**డీఎస్సీ ఫలితాల విడుదల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి**

**అభ్యర్థుల కుటుంబాల్లో దసరాకు ముందే పండగని వ్యాఖ్య**

**9వ తేదీన ఎల్బీస్టేడియంలో నియామక పత్రాలు అందజేత**

**నేటి నుంచి ధ్రువపత్రాల తనిఖీ.. 1:1 నిష్పత్తిలో ఎంపిక**

**తర్వాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెబ్ ఆప్షన్లు.. పోస్టింగ్**



హైదరాబాద్, సెప్టెంబరు 30 : ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదని భావోద్వేగ ం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగం అనే అంశం తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉందని, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం సాగిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. సోమవారం డీఎస్సీ%-%2024 ఫలితాలను సచివాలయంలో రేవంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేవలం ఒకసారి డీఎస్సీ నిర్వహించి 7,857 పోస్టులు భర్తీ చే శారని, తమ ప్రజా ప్రభుత్వం పది నెలల్లోనే 11,062 పోస్టులకు డీఎస్సీ నిర్వహించిందని తెలిపారు. ప్రతి పోస్టుకు 1:3 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపడతామని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామని, ఆయా అభ్యర్థుల కుటుంబాల్లో దసరా పండగకు ముందే పండగ వాతావరణం నెలకొనేలా చేస్తామని పేర్కొన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత టెట్ నిర్వహించాలని నిరుద్యోగుల నుంచి విజ్ఞప్తి వస్తే మరోసారి టెట్ నిర్వహించామని, ఫలితంగా డీఎస్సీ రాసేందుకు అదనంగా 1,09,168 మంది అభ్యర్థులు అర్హత సాధించారని గుర్తుచేశారు. డీఎస్సీ రాత పరీక్షలను జూలై 18వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు 26 సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీ, టెట్ నిర్వహణలో సమర్థంగా వ్యవహరించారని, బాగా కష్టపడ్డారని విద్యా శాఖ అధికారులను అభినందించారు. కాగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)

## ఇవేం కూల్చివేతలు?

**హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. ప్రభుత్వ భూములను కాపాడే పద్ధతి ఇది కాదు**

**రికార్డులు పరిశీలించకుండా కూల్చివేతకు యంత్రాలివ్వడమేంటి?**

**హైకోర్టునూ కూలుస్తామని యంత్రాలు అడిగితే ఇచ్చేస్తారా?**

**రాజకీయ బాస్‌లు చెప్పినట్టు చేస్తే ఇబ్బందుల్లో పడతారు.. ఇలాగైతే జైళ్లకు..**

**ఆదేశాలు పాటించకుంటే హైడ్రా జీవోపై స్టే.. ట్రాఫిక్ రద్దీపై ఏం చర్యలు తీసుకున్నారు?**

**కావూరి హిల్స్, అమీన్‌పూర్‌కు మధ్య వివక్షేల?.. పెద్దలను వదిలేసి.. పేదలను కొడుతున్నారు**

**కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేస్తాం.. సహజ న్యాయసూత్రాలు అంటే తెలియదా?**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధపై ధర్మాసనం ఫైర్**

హైదరాబాద్, సెప్టెంబరు 30 : అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న తీరు పట్ల హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఆదివారం కూల్చివేతలు చేపట్టడమేంటని ప్రశ్నించింది. కూల్చివేతల సమయంలో సహజ న్యాయసూత్రాలను కూడా పాటించడంలేదని తప్పుబట్టింది. రికార్డులు పరిశీలించకుండానే.. తహసీల్దార్ అడిగారంటూ కూల్చివేతలకు సిబ్బందిని, యంత్రాలను ఎలా కేటాయిస్తారంటూ హైడ్రా కమిషనర్‌పై మండిపడింది. హైకోర్టు భవనాన్ని కూల్చివేస్తామంటూ చార్మినార్ తహసీల్దార్ యంత్రాలు అడిగితే ఇస్తారా? అని



(మిగతా 2వ పేజీలో)



## పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలొద్దు

**::: సాల్ట్ ప్రాజెక్టు ద్వారా టీచర్లకు శిక్షణ: మంత్రి లోకేశ్**

## నేరస్థులను వదలొద్దు

**రాజకీయ అరాచక శక్తులను ఉపేక్షించొద్దు**

**పోలీసుల పనితీరులో మార్పు కనిపించాలి**

**గత ప్రభుత్వ తాలూకు వాసనలు**


**ఒక్క పోలీసు స్టేషన్‌లోనూ కనిపించరాదు**

**వనరులు దోపిడీ చేసిన దొంగలు జైలుకెళ్లాలి**

**ఐదేళ్లూ ప్రజల్ని వేధించిన వారికి శిక్ష పడాలి**

**పోలీసు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు**

**తిరుమల కొండపైన అక్రమాలపై ఆరా**



అమరావతి, సెప్టెంబరు 30 : నేరాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాజకీయ ముసుగు వేసుకుని అరాచకాలకు తెగబడే శక్తులపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అమరావతిలోని ఏపీ సచివాలయంలో సీఎస్, డీజీపీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సీఐడీ ఏడీజీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి కేసుల స్థితి గతులపై అధికా రులతో మాట్లాడారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల కొండపైన అక్రమాలపై విజిలెన్స్ నివేదికలోని అంశాలను ప్రస్తావించారు. వైసీపీ నేతలు అడ్డగోలుగా జారీచేసిన బ్రేక్ దర్శనాల టికెట్లకు కమీషన్ల వసూళ్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సంఖ్యలో చూపించిన తేడాలు, ఇతర అంశాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. పోలీసుల పనితీరులో అన్ని చోట్లా మార్పు కనిపించాలని, గత ప్రభుత్వ వాసనలు ఒక్క పోలీసు స్టేషన్‌లోనూ కనిపించడానికి వీల్లేదని డీజీపీ తిరుమలరావుకు సూచించినట్లు తెలిసింది. 'టెక్నాలజీకి ప్రాధాన్యం ఇవ్వాలి. కేసుల్లో శిక్షలు పెరిగితేనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్న మీ పోలీసు సూత్రాన్ని గట్టిగా అమలుచేయండి' అని సీఎం వ్యాఖ్యానించినట్లు తెలిసింది. జగన్ పాలనలో వైసీపీ నేతలు రాష్ట్రమంతా దోచేశారని, ఇసుక దోపిడీలో తవ్వే కొద్దీ అక్రమాలు ఉన్నాయని అన్నట్టు సమాచారం. సహజ, ప్రభుత్వ వనరులు దోపిడీ చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని ఆదేశించారు. ప్రజల నుంచి వేలాది ఫిర్యాదులు టీడీపీ కార్యాలయానికి వస్తున్నాయని, అందులో భూ సంబంధింత అక్రమాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజల్ని వేధించి హింసించిన వ్యక్తుల్ని జైల్లో పెట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన ఇళ్లను రాక్రీట్ అనే సంస్థకు ఎలాంటి టెండర్ లేకుండా కట్టబెట్టిన వైనాన్ని విజిలెన్స్ డీజీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. అప్పటి రాప్తాడు వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడికి చెందిన సంస్థ చేపట్టిన పనుల కన్నా కోట్లాది రూపాయల బిల్లులు అధికంగా డ్రా చేసుకున్నట్లు విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. మొత్తం ఏడు జిల్లాల్లో 52 వేల ఇళ్ల నిర్మాణం కాంట్రాక్టు తీసుకుని 23 వేల ఇళ్లకు పైగా పూర్తి చేయలేదని, ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు 50 కోట్లకు పైగా అదనపు చెల్లింపులు జరిగాయని వివరించినట్లు

(మిగతా 2వ పేజీలో)



## తిరుమల లడ్డూపై మీ వైఖరేమిటి?

**రాష్ట్ర సిట్‌నే కొనసాగించాలా?.. కేంద్ర దర్యాప్తు అవసరమా?**

**3 నాటికి స్పష్టత ఇవ్వండి.. కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం**

**దేవుడిని అయినా రాజకీయాలకు దూరంగా ఉంచాలి**

**నెయ్యి కల్తీ అయినట్టుగా ఆధారాలు ఉంటే చూపాలి**

**విచారణ పూర్తి కాకుండానే ముఖ్యమంత్రి మీడియా ముందుమాట్లాడడమేంటి?.. ధర్మాసనం వ్యాఖ్య**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : తిరుమల లడ్డూ అపవిత్రమైన వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ స్థాయిలో దర్యాప్తు అవసరమా? లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టు కోరింది. వచ్చే గురువారం వరకు కేంద్రం తన వైఖరిని తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు అత్యున్నత న్యాయస్థానం సూచించింది. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా సీబీఐ నేతృత్వంలో విచారణ జరిపించాలని, కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయమైనందున అందరికీ నిజం తెలియాలంటూ సుప్రీంకోర్టులో ఐదు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో.. బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్యస్వామి, టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డితోపాటు చరిత్రకారుడు డాక్టర్ విక్రమ్ సంపత్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు దుష్యంత్ శ్రీధర్ కలిపి దాఖలు చేసిన

(మిగతా 2వ పేజీలో)

## సిద్ధూపై ఈడీ కేసు

**లోకాయుక్త ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదు**

**ముడా ప్లాట్ల కేటాయింపులో మనీలాండరింగ్ కేసు**



న్యూఢిల్లీ/బెంగళూరు: కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) ప్లాట్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని లోకాయుక్త నమోదు చేసిన ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) ఆధారంగా ఈ చర్యకు దిగింది. సిద్ధరామయ్య, భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి తదితరులపై కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసింది. పార్వతి నుంచి 3.16 ఎకరాలను సేకరించిన ముడా ప్రతిగా 50:50 నిష్పత్తిలో

(మిగతా 2వ పేజీలో)

# ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు భావోద్వేగం



తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు వేర్వేరుగా ఉండటంతో పిల్లల్లో ఆత్మనూన్యత భావం ఏర్పడదని, దానిని తొలగించి వారి సమగ్ర వికాసానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో రూ.వంద కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కొడంగల్, మధిర నియోజక వర్గాల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కోళ్ల షెడ్లు, అద్దె గృహాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసిందని, కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. గత ప్రభుత్వం ఏళ్ల తరబడి టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని.. తాము అధికారంలోకి వచ్చాక వివాదాలకు తావు లేకుండా 34,706 మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టామని చెప్పారు.

### నియామకాలే లక్ష్యంగా !

నిరుద్యోగులకు అండగా నిలవడం, ఉద్యోగ నియామకాలే లక్ష్యంగా తాము అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని సీఎం పేర్కొన్నారు. ఉపాధ్యాయ పోస్టల భర్తీని 65 రోజుల్లోనే పూర్తి చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రూప్ 1, 2, 3 పోస్టులను అంగడీ సరకుల్లా మార్చిన పీఎస్సీని ప్రక్షాళన చేశామన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే గ్రూపు%-%1 ఫలితాలను ప్రకటించి, వారిని కూడా తెలంగాణ పున ర్ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తామన్నారు. మొత్తంగా మొదటి ఏడాదిలోనే 60వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సంఖ్యతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో మూసేయబోమని చెప్పారు. 317 జీవో సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణపై ప్రత్యేక కమిటీని వేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ఏ విభాగంలో కూడా ఖాళీ పోస్టు లేకుండా నియామకాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర, తుమ్మల, పొంగులేటి, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యా శాఖ కమిషనర్ నరసింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ధ్రువీకరణ పత్రాల పరిశీలన

ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా మంగళవారం నుంచి 5వ తేదీ వరకు జిల్లాల వారీగా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ను ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు సోమవారం అధికారులు షెడ్యూల్ను విడుదల చేశారు. ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్కు సంబంధించి అభ్యర్థులకు ఈ%-%మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇస్తారు. ప్రతి పోస్టుకు ముగ్గురి చొప్పున అంటే... 1:3 నిష్పత్తిలో ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ను నిర్వహి స్తారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం ప్రతి పోస్టుకు ఒక్కరి చొప్పున అంటే... 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. డీఈవోల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగనుంది. 1:1 జాబితాలో ఎంపికైన అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెబ్ ఆప్షన్లను తీసుకుంటారు. ఈ వెబ్ ఆప్షన్ల ఆధారంగా పోస్టింగ్లను ఇస్తారు. ఆ లోపు అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను జారీ చేయనున్నారు.

### డీఎస్సీ వివరాలు

మొత్తం 11,062 పోస్టుల భర్తీకి 2024, ఫిబ్రవరి 29న నోటిఫికేషన్ను జారీ చేశారు. ఈ పోస్టుల కోసం మొత్తం 2,79,838 మంది అభ్యర్థులు దరఖాస్తులను చేసుకున్నారు. జూన్ 18 నుంచి ఆగస్టు 5వ తేదీల మధ్య 26 సెషన్స్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)లను నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 2,46,584 మంది అభ్యర్థులు అంటే... 88.11 శాతం మంది హాజరయ్యారు. అనంతరం ప్రాథమిక కీని విడుదల చేశారు. ఈ కీపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తుది కీని విడుదల చేశారు. ఈ తుది కీపై కూడా కొన్ని అభ్యంతరాలు నమోదయ్యాయి. దాంతో మళ్లీ ఈ అభ్యంతరాలను పరిశీలించి సోమవారం ఫలితాలను వెల్లడించారు. జిల్లాల వారీగా జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించారు. ఈ ఫలితాలను https://schooledu.telangana.gov.in అనే వెబ్సైట్లో అభ్యర్థులు పరిశీలించుకోవచ్చు.

# ఇవేం కూల్చివేతలు?

ప్రశ్నించింది. కోర్టు తీర్పులను ఉల్లంఘించి వ్యవహరిస్తే జైలుకు వెళ్తారని హెచ్చరించింది. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేటలో ఓ ప్రైవేటు ఆస్పత్రి భవనాన్ని ఆదివారం (ఈ నెల 22న) కూల్చివేయడంపై దాఖలైన పిటిషన్పై హైడ్రా కమిషనర్, అమీన్పూర్ తహసీల్దార్ స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం అమీన్పూర్ తహసీల్దార్ రాధ ప్రత్యక్షంగా, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్గా కోర్టు ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. వారిని దాదాపు గంటన్నరపాటు ప్రశ్నించిన జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం.. హైడ్రా తీరు పట్ల తాము సంతృప్తిగా లేమని, ప్రభుత్వ భూములను రక్షించే పద్ధతి ఇది కాదని వ్యాఖ్యానించింది. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత కూల్చివేతలు చేపట్టరాదన్న ప్రాథమిక విషయం తెలియకపోవడమేంటని విస్మయం వ్యక్తం చేసింది. "పొలిటికల్, ఎగ్జిక్యూటివ్ బాస్లు చెప్పినట్లు చేస్తే చాలా ఇబ్బందుల్లో పడతారు. వారిని సంతృప్తి పరిచేందుకు చట్టాలను ఉల్లంఘించొద్దు. మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. మా తీర్పులను ఉల్లంఘిస్తూ ఇలాగే వ్యవహరిస్తే చంచల్గూడ, చర్లపల్లి జైళ్లకు వెళ్తారు. ప్రభుత్వ భూములను రక్షించే విధానం ఇది కాదు. చట్టాలను, తీర్పులను ఉల్లంఘిస్తూ ఏం సాధిద్దామనుకుంటున్నారు? రాత్రికి రాత్రే అంతా మారిపోతుందని భ్రమ పడుతున్నట్లున్నారు! ఈ దేశంలో సహజ న్యాయసూత్రాలు ఉన్నాయని తెలుసా? వ్యక్తి చనిపోయే ముందూ చివరి కోరిక ఏంటని అడుగుతారు. భవనం కూల్చేముందు యజమానికి చివరి అవకాశం ఇవ్వరా? ప్రస్తుత కేసులో విద్యుత్ కనెక్షన్ కట్ చేయడంపై స్టే ఉంది. భవన నిర్మాణ అనుమతుల రద్దుపై స్టే ఉంది. అవేవీ పట్టించుకోకుండా ఎలా కూలుస్తారు?"అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

### ఆ గడువు పూర్తికాకుండానే కూల్చేస్తారా?

48 గంటల్లో భవనాన్ని ఖాళీ చేయాలంటూ శనివారం సాయంత్రం నోటీసు ఇచ్చి.. గడువు పూర్తికాకముందే ఆదివారం ఉదయం 7.30 గంటలకు కూల్చివేశారని హైకోర్టు గుర్తు చేసింది. తహసీల్దార్ ఆదివారం విధుల్లో ఉండటమేంటని ప్రశ్నించింది. "ఉదయం 7.30 అల్పాహారం కూడా పూర్తికాదు. ఇది కక్షతో, కుట్రపూరితంగా చేపట్టిన చర్య కాదా? నోటీసు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటారా? ఇలాగే చేస్తే సూమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి విచారిస్తాం. అసలు తహసీల్దార్కు సర్వే, దాని విధానం ఏంటో తెలుసా? హైడ్రా ఏర్పాటు జీవో 99లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నారు. హైడ్రాకు ట్రాఫిక్, విపత్తు నిర్వహణ వంటి అనేక విధులు ఉన్నాయి. కానీ, కేవలం కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సహా నిర్దేశించిన ఇతర విధుల విషయంలో ఏం చర్యలు తీసుకున్నారు? మాదాపూర్ వంటి ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్లో ఉండాల్సిన పరిస్థితి ఉంది. చెరువుల చుట్టుపక్కల భూములు కొనాలంటే భయపడాలని మీరు (రంగనాథ్) ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మీరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటున్నారా? మేం అమీన్పూర్ గురించి మాట్లాడుతున్నాం.. కావూరి హిల్స్ వరకు రాలేదు. అడిగిన దానికి సమాధానం చెప్పండి. పెద్దలను వదిలేసి పేదలను కొడుతున్నారు. వివక్ష చూపుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. హైడ్రా ఏర్పాటు అభినందనీయం. కానీ, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరం. హైడ్రా జీవోను సవాల్ చేస్తూ




దాఖలైన పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయి. ఇలాగే వ్యవహరిస్తే జీవోపై స్టే ఇస్తాం" ధర్మాసనం హెచ్చరించింది.

### మూసీపై 20 లంచ్మోషన్ పిటిషన్లు

మూసీ రివర్బెడ్ ఖాళీ చేయిస్తామంటూ సర్వే చేపడుతుండటంపై హైకోర్టుకు పిటిషన్లు వెల్లువలా వస్తున్నాయని ధర్మాసనం తెలిపింది. కేవలం సోమవారం ఒక్కరోజే మూసీ కూల్చివేతలకు సంబంధించి దాదాపు 20 లంచ్మోషన్లు ఇచ్చినట్లు పేర్కొంది. రిజిస్టర్డ్ సేల్డీడ్, భవన నిర్మాణ అనుమతులు, కోర్టు స్టే ఉత్తర్వులు పరిశీలించకుండా చర్యలు తీసుకోవడమేంటని తప్పుబట్టింది. "ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపించింది. అక్రమ నిర్మాణాలుగా తేల్చిన తర్వాత రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు? పంచాయతీ, మునిసిపాలిటీ, జీహెచ్ఎంసీ ఎలా అనుమతులు ఇస్తాయి? ఒక శాఖ అనుమతులు ఇచ్చి.. మరో శాఖ కూల్చివేయడమేంటి? రిజిస్ట్రేషన్ జరగకుండా రిజిస్ట్రార్కు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత లేదా? ఎఫ్టీఎల్లో నిర్మాణాలు అంటున్నారు. ఓఆర్ఆర్ పరిధిలో ఒక్క చెరువుకు కూడా ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వకుండా, సర్వే చేయకుండా అక్రమ నిర్మాణాలుగా ఎలా తేలుస్తారు ? నల్లకుంట, బతుకమ్మ కుంట ఇప్పుడు ఉన్నాయా?" అని ప్రశ్నించింది. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమాధానమిస్తూ.. ఓఆర్ఆర్ పరిధిలో 2,500 చెరువులు ఉండగా 1,320 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్లు, 138 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు పట్ల అత్యంత గౌరవం ఉందని, తహసీల్దార్ అడిగినందునే మెన్ అండ్ మెషినరీ ఇచ్చామని, తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అలాగే మూసీ సుందరీకరణ, కూల్చివేతలు, తరలింపుపై హైడ్రాకు సంబంధం లేదన్నారు. ప్రస్తుతం ఉన్నవాటిని రక్షించుకోవాలని తాము ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అయితే అసాధారణ కేసుల్లో మాత్రమే తాము అధికారుల హాజరుకు ఆదేశిస్తామని, ఇది అసాధాణ కేసు అని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబరు 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి (స్టేటస్కో) కొనసాగించాలని.. కౌంటర్లు దాఖలు చేయాలని పేర్కొంది.

# తిరుమల లడ్డూపై మీ వైఖరేమిటి?

మరో పిటిషన్ సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే.. ఆ మూడు పిటిషన్లతోపాటు తన పిటిషన్ను సైతం కలిపి విచారించాలని సురేశ్ చవాంకే తరఫున సీనియర్ న్యాయవాది సోనియా మాథుర్ కోరారు. స్వతంత్ర సంస్థతో దర్యాప్తును ఆయన కోరుతున్నారు. సురేశ్ చవాంకే విజ్ఞప్తి మేరకు ధర్మాసనం నాలుగు పిటిషన్లనూ కలిపి విచారించింది. సుబ్రమణ్య స్వామి తరఫున సీనియర్ న్యాయవాది రాజశేఖర్ రావు, వైవీ సుబ్బారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సురేశ్ చవాంకే తరఫున సీనియర్ న్యాయవాది సోనియా మాథుర్, ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, టీటీడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హాజరయ్యారు. ఈ పిటిషన్ మొత్తం ప్రపంచంలో నివసించే కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చ్టేసదని, ఎంతోమంది మనోభావాలకు సంబంధించినదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై బహిరంగ ప్రకటనలు చ్టేసటప్పుడు ఆచితూచి వ్యవహరించాలని సూచించింది. టీటీడీలో లడ్డూల తయారీకి కల్తీ నెయ్యి వాడినట్టు సీఎం చంద్రబాబు బహిరంగంగా ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కేసు విచారణలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి ఇలాంటి ప్రకటనలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పరీక్షలు జరిపిన తర్వాత నెయ్యిని తిరస్కరించినట్టు, ప్రయోగశాలల నివేదికలు కూడా అదే విషయాన్ని ప్రాథమికంగా నిర్ధారించాయని న్యాయస్థానం గుర్తు చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ప్రకటన ప్రకారం కల్తీ నెయ్యిని ఏనాడూ ఉపయోగించలేదని కొన్ని పత్రికలు నివేదించాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మీరు రాజ్యాంగబద్ధమైన పదవిని నిర్వహిస్తున్నప్పుడు.. దేవుళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఆశిస్తున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు.

### రెండు ట్యాంకర్లను ఎన్డీడీబీకి పంపాం : సిద్ధార్థ లూథ్రా

టీటీడీ తరఫున వాదించిన సిద్ధార్థ లూథ్రా.. జూన్లో పంపిణీ చేసిన నెయ్యి, అలాగే జూలై నాలుగు వరకూ అదే కంపెనీ సరఫరా చేసిన నెయ్యిని పరీక్షలకు పంపలేదని తెలిపారు. జూలై 6,12 తేదీల్లో రెండు ట్యాంకర్లలో కంపెనీ పంపిన నెయ్యిని ఎన్డీడీబీ పరీక్షల కోసం పంపినట్టు ఆయన వివరించారు. ఈ నమూనాల ప్రకారం నెయ్యి కల్తీ అయినట్టు తెలిసిందన్నారు. జూన్లోనూ, జూలై 4 వరకు సరఫరా చేసిన నెయ్యినీ లడ్డూల తయారీకి ఉపయోగించినట్టు ఆయన తెలిపారు. ఈ అంశం పై దర్యాప్తు తప్పనిసరి అని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడిందని, ఈ మేరకు సెప్టెంబరు 25న దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చ్టేసందుకు సిట్ను ఏర్పాటు చేశారని తెలిపారు. దర్యాప్తు జరుగుతున్న క్రమంలో రాజ్యాంగ హోదాలో ఉన్న ముఖ్యమంత్రి ప్రకటన చేయడం మంచిది కాదని కోర్టు అభిప్రాయ పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్నే కొనసాగించాలా? లేదా కేంద్ర దర్యాప్తు అవసరమా అనేది సొలిసిటర్ జనరల్ గురువారంలోపు తమకు తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అదేరోజుకు కేసు విచారణను వాయిదా వేసింది.

# సిద్ధూపై ఈడీ కేసు

ఖరీదైన ప్రాంతంలో ఆమెకు 14 ప్లాట్లను కేటాయించింది. దీంట్లో అవినీతి, అధికార దుర్వినియోగం జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఈ కేసులో సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్ అనుమతి మంజూరు చేశారు. దీన్ని సిద్ధూ హైకోర్టులో సవాల్ చేసినా చుక్కెదురైంది. అనంతరం బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు ఆయనపై లోకాయుక్త పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాని ఆధారంగా సిద్ధరామయ్య తదితరులపై ఈడీ సోమవారం కేసు నమోదు చేసింది. విచారణకు రావాలంటూ ఆయనకు సమన్లు జారీ చేసే వీలుంది. అలాగే ఆస్తులను కూడా అటాచ్ చేయవచ్చు.

### 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేస్తా : ముడా కమిషనర్కు పార్వతి లేఖ

మైసూరు: భూపరిహారంగా ముడా తనకు కేటాయించిన 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేందుకు కర్నాటక సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతి ముందుకు వచ్చారు. ఈ మేరకు ముడా కమిషనర్కు సోమవారం ఆమె లేఖ రాశారు. మైసూరు కేసరే గ్రామంలో తనకు చెందిన 3.16 ఎకరాల భూమిని ముడా తీసుకొని.. విజయనగర లేఔట్ ఫేజ్-3, ఫేజ్-4లో తనకు 14 ప్లాట్లను కేటాయించిందని ఆమె వివరించారు. 'సేల్ డీడ్ను రద్దు చేయడం ద్వారా నేనీ 14 ప్లాట్లను తిరిగి ఇచ్చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ముడా ఈ ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ దిశగా సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని పార్వతి ముడా కమిషనర్ను కోరారు. ముడా కేటాయింపుల్లో సిద్ధరామయ్యపై దర్యాప్తునకు హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇవ్వడం, లోకాయుక్త పోలీసుల కేసు నమోదు, తాజాగా సోమవారం ఈడీ కేసు నమోదు నేపథ్యంలో.. ప్లాట్లను తిరిగి ఇచ్చేయాలని పార్వతి నిర్ణయం తీసుకున్నారు.

# నేరస్థులను వదలొద్దు

తెలిసింది. ఇలాంటి దోపిడీతో పాటు మదనపల్లె ఫైల్స్ లాంటివి రాష్ట్రంలో చాలా చోట్ల ఉన్నాయని, పోలీసు శాఖ సీరియ స్గా తీసుకోవడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. చిన్న భూకబ్జా అయినా బాధ్యులకు శిక్ష పడేలా చూడాలని, బాధితులకు న్యాయం జరగాలని అన్నట్టు తెలిసింది. మద్యపాన నిషేధం పేరుతో ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చిన జగన్.. వేల కోట్లు ప్రజల నుంచి పీల్చేశారని, అవినీతి సొమ్ము మొత్తం కక్కిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆస్కారం ఉండదన్నారు. ఈ కేసులో కొంత పురోగతి సాధించామని, ఏపీ బేవరేజెస్ కార్యాలయంలో జరిపిన సోదాల్లో భారీగా డాక్యుమెంట్లు సీజ్ చేశామని ఈ సందర్భంగా సీఐడీ ఏడీజీ చెప్పినట్టు తెలిసింది. సైంటిఫిక్, డిజిటల్ ఎవిడెన్స్తో బాధ్యులకు కోర్టుల్లో శిక్షలు పడేలా ఉచ్చు బిగించాలని సీఎం సూచించినట్లు సమాచారం.



# పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలొద్దు

### సాల్ట్ ప్రాజెక్టు ద్వారా టీచర్లకు శిక్షణ: మంత్రి లోకేశ్

అమరావతి, సెప్టెంబరు 30 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఎస్జీటీలకు సాల్ట్ ప్రాజెక్టు ద్వారా శిక్షణ ఇప్పించాలని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. తద్వారా టీచర్లలో కెపాసిటీ బిల్డింగ్ జరగాలన్నారు. పాఠశాల విద్యాశాఖపై సోమవారం ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. స్టూడెంట్ కిట్ బాలురు, బాలికలకు ఒకేవిధంగా ఉండాలని సూచించారు. పాఠ్యపుస్తకాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయపరమైన రంగులు, కంటెంట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు శిక్షణ పూర్తి కావాలని సూచించారు. పాఠశాలల్లో సౌకర్యాలు, ఫలితాల మెరుగుదలలో ఆ కమిటీల భాగస్వామ్యం అర్థవంతంగా ఉండాలన్నారు. పాఠశాలల నిర్వహణపై అభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేకంగా యాప్ రూపొందించాలని ఆదేశించారు. ఈ యాప్లో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చేయాల్సిన పనులు టీచర్లు చేయొద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేల కోట్లు ఖర్చు చేస్తున్నా విద్యార్థుల హాజరు 70 శాతంగానే ఉందని, దీనికి కారణాలు గుర్తించి హాజరు శాతం పెంచడానికి చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో ఉన్నతాధికారులు కోన శశిధర్, వి.విజయరామరాజు, కృతికా శుక్లా, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# నిర్మలకు ఊరట
# దర్యాప్తుపై హైకోర్టు స్టే

బెంగళూరు: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్కు ఊరట లభించింది. ఈడీని అడ్డం పెట్టుకొని వ్యాపారవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల పేరిట కోట్లాది రూపాయలు వసూలు చేశారనే కేసులో నిర్మల, ఇతరులపై సాగుతున్న దర్యాప్తుపై కర్నాటక హైకోర్టు సోమవారం స్టే విధించింది. నిందితుల్లో ఒకరైన బీజేపీ నేత నళిన్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్పై విచారణ జరిపిన జస్టిస్ ఎం.నాగప్రసన్న దర్యాప్తుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. తదుపరి విచారణను అక్టోబరు 22కు వాయిదా వేశారు. ఆదర్శ్ ఆర్ అయ్యర్ చేసిన ఫిర్యాదు మేరకు.. స్పెషల్ కోర్టు ఆదేశాలతో నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఈడీ అధికారులపై శనివారం ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతీయ న్యాయసంహిత సెక్షన్ 384 (బెదిరించి డబ్బు గుంజడం), 120బి (నేరపూరిత కుట్ర), సెక్షన్ 34 కింద వీరిపై కేసు నమోదైంది.



## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను అభినందించిన ఏసిపి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో గల 2136 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారానికి కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెండువేల పైచిలుకు కేసులను సంబంధిత వ్యక్తులతో మాట్లాడి లోక్ అదాలత్ కు వారిని తీసుకువెళ్లి ఆ కేసుల పరిష్కారానికి పోలీసులు తమ మీద బాధ్యత వేసుకొని పనిచేశారన్నారు. సిడిఓ లా పనితీరు బేష్ అని కితాబిచ్చారు. ఇదే పనితీరును పోలీసులు శాంతి భద్రతల విషయంలో కూడా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడేదే లేదని, వాటికి భంగం కలిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ వరగంటి రవి, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, సిహెచ్ తిరుపతి, తోట తిరుపతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## యాక్సిడెంట్ కేసును ఛేదించిన పోలీసులు

**- సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి లారీని కనిపెట్టిన పోలీసులు**

**- కేసును ఛేదించిన పోలీసులను నగదు రివార్డు అందించిన ఏసీపీ**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఇటీవల హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లడంతో ఒక వ్యక్తి మృతి చెందిన విషయం విధితమే. ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు తమ చాకచక్యంతో కేసును చేదించారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు టౌన్ సిఐ తిరుమల గౌడ్ ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై యూనస్ అహ్మద్ అలీ తన బృందంతో విచారణ ప్రారంభించారు. సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించి యాక్సిడెంట్ చేసిన లారీ కోసం పలు ప్రాంతాలు గాలించిన పోలీసులకు చివరకు నిర్మల్ సమీపంలో లారీ ఉన్నట్టు గుర్తించి లారీని ట్రేస్ చేసి పట్టుకున్నారు. కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు ప్రమదం జరిగిన కొన్ని రోజులకే చేదించారు. దీనిపై హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఎస్సై యూనస్ అహ్మద్ అలీతో పాటు హెడ్ కానిస్టేబుల్ సంపత్, హెూంగార్డ్ రవిని అభినందించారు. వీరికి తన చేతుల మీదుగా నగదు రివార్డును కూడా అందజేశారు.




## ఏటీఎం ఇలా వినియోగదారులు ఎలా

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి ,సెప్టెంబర్ 30, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని యూనియన్ బ్యాంక్ ఎటిఎం మూసి ఉండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎం అంటే ఎని టైం మనీ అందుబాటులో ఉండాలి గాని మరమ్మత్తుల కారణంగా మూసి ఉండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడు తున్నారు. పవర్ సప్లై యుపిఎస్ పనులు జరుగుతున్నాయని ఎన్ని రోజులు పడుతుందో తాము చెప్పలేమని బ్యాక్ మేనేజర్ సాయివి రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా మండల కేంద్రంలో అధిక సంఖ్యలో సుమారు పదివేల వరకు ఖాతాదారులు ఉన్న బ్యాంకు కాబట్టి ఏటీఎం ప్రతిరోజు అందుబాటులో ఉంచాలని ఈ ఏటీఎం ప్రత్యేకత ఏమిటంటే ఖాతాదారుడు నేరుగా డిపాజిట్ చేసుకునే సౌకర్యం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.



## మాదారం వెళ్ళాలంటే ముక్కు మూసుకోవాల్సిందేనా

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 30,

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐబీ చెక్ పోస్ట్ సమీపంలో రోడ్డు పక్కన వ్యర్ధాలు చెత్త పడేయడంతో దుర్గంధంతో కూడిన వాసనతో ముక్కులు పగిలిపోతున్నాయి. ప్రతిరోజు మాదారం టౌన్షిప్ మాదారం త్రీ ఇయిన్ క్లైన్ నర్సాపూర్ తిర్యాణి మండలాలకు వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు ఈ చెక్ పోస్ట్ వద్దకు రాగానే ముక్కు మూసుకుని వేళ్ళే పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ అధికారులు ఇక్కడ వ్యర్థాలను చెత్త వేసే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# స్కూల్ బస్సు కిందపడి చిన్నారి దుర్మరణం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి మూడేండ్ల చిన్నారి దుర్మరణం చెందింది. ఈ విషాదకర సంఘటన సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ముస్తాబాద్‌లో స్కూల్ బస్సు కిందపడి మూడేండ్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది.పాప మృతికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ చిన్నారి తల్లిదండ్రులు మహర్షి స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. బంధువుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, అప్పటి వరకు కండ్లముందే కదలాడిన చిన్నారి అంతలోనే మృత్యు ఒడిలోకి చేరడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




**మహర్షి స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలి**

**విద్యార్థినీ కుటుంబానికి న్యాయం చేయాలి**

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ పట్టణంలో గల మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఒకటి తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల ఆవరణలో బస్సు టైర్ల కింద పడి మృతిచెందడం తెలిసిందే. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేసి, ఆ స్కూల్ ని సీజ్ చేయాలి.వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి అని పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు

## సెప్టెంబర్ 28, 29, 30 తేదీలు శని, ఆది, సోమవారాలు

## భద్రాద్రి పుణ్య గోదావరి నదిలో పూజాదికాలు నిర్వహిస్తున్న భక్తులు.

**భద్రాద్రిలో ముగియనున్న మహాలయపితృపక్షాలు.**





జన సముద్రం సెప్టెంబర్ 30 బ్యూరో చీఫ్ టి.జి ఎ.పీ

ప్రతి సంవత్సరం వినాయక చవితి తరువాత భాద్రపద బహుళ పక్షంలో పితృదేవతలు సంతోషించి తమ సంతానానికి దీవెనలు ఇచ్చే రోజులే మహాలయ పితృపక్షాలు. ఈ 15 రోజులు తమ పితృదేవతలను సంతృప్తి పరచి వారి శుభాశీస్సులను కుటుంబ సభ్యులు అందుకుంటారు. సెప్టెంబర్ 18 వ తేదీ భాద్రపద బహుళ పాద్యమిబుధవారం నుండి అక్టోబర్ 2వ తేదీ మహాలయ అమావాస్య (పెద్దల అమావాస్య) బుధవారం వరకు నిర్వహించే ఈ పర్వ దినాలలో స్వర్గస్తులైన తమ తల్లిదండ్రులకు, గతించిన ఇతర పెద్దలకు వారి కుమారులు మహాలయ శ్రార్ధములు (పిండ ప్రధానములు) ఆచరిస్తారు. పుణ్యక్షేత్రాలలో జీవనదులు ప్రవహిస్తున్న పుణ్య తీర్థాల వద్ద అధిక సంఖ్యలో ఈ పిత్రు కార్యాలు చేసుకుంటారు. సోదర సమేతంగా శ్రీరామచంద్రుడు తన తండ్రి దశరధునికి పిత్రు కార్యం ఆచరించిన ప్రాంతమైనందున భద్రాచలం దివ్య క్షేత్రాన్ని పితృ ముక్తి క్షేత్రం అని అంటారు. శ్రీరాముడు గోదావరి నదిలో పిత్రుకార్యం నిర్వహించినందున, భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో జగద్గురు శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్య స్వామి వారు పుణ్య గోదావరి నదిలో స్నానమాచరించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నందున భద్రాద్రి గోదావరి నది వద్ద అధిక సంఖ్యలో భక్తులు పితృ కార్యాలు చేస్తుంటారు.మహాలయ పితృపక్షాలు కేవలం రెండు రోజులే ఉన్నందున గడచిన శని, ఆది, సోమవారాలు తెలుగు రాష్ట్రాలు, చత్తీస్గడ్, ఒరిస్సాల నుండిఅధిక సంఖ్యలో వచ్చిన భక్తులు గోదావరి పుణ్యనది స్నానాలు ఆచరించి పితృదేవతలకు పిండ ప్రధానాలు నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ మహాలయ అమావాస్య అయినందున అధిక సంఖ్యలో భక్తులు నదీ స్నానాలు చేసి పితృదేవతలకు తీర్థ విధులు ఆచరించి పితృదేవతల దీవెనలు అందుకుంటారు. అంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుని స్వామివారి శుభాశీస్సులు పొందుతారు.



## ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్న కళాశాల విద్యార్థినులు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )సెప్టెంబర్ 30 ఖానాపూర్ పట్టణంలోని సోమవారం మధ్యాహ్నం కళాశాలకలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు మంగళవారం నుండి పాఠశాలలకు సెలవు దినాలు ప్రకటించడంతో ముందస్తుగా బతకమ్మ పండగ సంబరాలు విద్యార్థులు అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులందరూ ఆనందోత్సాహంతో నృత్యాలు చేశారు అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలారు



## పట్టు పరిశ్రమలతో రైతులకు లాభదాయకం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

పట్టు పరిశ్రమ, పట్టుపురుగుల పెంపకంతో రైతులకు మేలు జరుగుతుందని పట్టు పరిశ్రమల శాఖ రీజనల్ డైరెక్టర్ శైలజ అన్నారు. సోమవారం ఉదయం జన్నారం పట్టణంలోని రైతు వేదికలో రైతులకు పట్టు ప్రశ్రమపై అవగాహన కల్పించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో రైతులు పట్టుపురుగుల పెంపకంపై అసక్తిని పెంచుకునేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమల శాఖ %ూతీఝఉవంష్త్ర% పార్వతి, సెంట్రల్ సెరికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని సత్కరించిన రాచకొండ కమిషనర్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 30: రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో సీసీఎస్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన శ్రీ ఏ. బద్యాకు సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ తన కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భీమలింగం కత్వను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం సంగెం వద్ద బీమలింగం కత్వ ను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.మూసీ నది ని ప్రక్షాళన చేసేందుకు తెలంగాణ సర్కార్ శ్రీకారం చుట్టింది గత 40 ఏళ్లుగా మూసీని ప్రక్షాళన చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.ఈ బాధల నుంచి మూసీ పరివాహక ప్రజలకి విముక్తి కలిగేలా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

## ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

### -జిల్లా ఎస్సీ డీ డీ రవీందర్ రెడ్డి.



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: సెప్టెంబర్ 30: 2024-25 విద్యా సంవత్సరానికి మంచిర్యాల జిల్లాలోని ఎస్సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల ఉపసంచాకులు పోటు రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 2024-2025 నకు ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాడానికి మూడు దశల్లో ప్రక్రియ ఉంటుందని డెమో అతెంటేకేషన్,బయోమెట్రిక్ అతేంటికేషన్, రిజిస్ట్రేషన్ పైన తెలిపిన 3 ప్రక్రియలకు సంబంధించి ముందుగా ఎస్సీ విద్యార్థి మొదటి దశకు డెమో అతేంటికేషన్, చేయవలసి ఉంటుందన్నారు. అందులో భాగంగా విద్యార్థి ఈ పాస్ వెబ్సైట్ నందు ప్రెస్ రెన్యువల్ రిజిస్ట్రేషన్ లో భాగంగా తన ఆధార్ కార్డు నెంబర్ ను సమర్పించి తన ఎస్ఎస్సీ డీటెయిల్స్ తో మ్యాచ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ విద్యార్థి ఆధార్ డీటెయిల్స్ తన ఎస్ఎస్సి డీటెయిల్స్ తో మ్యాచ్ అయితే కనుక డెమో అదేంటికేషన్ విజయవంతమైనట్లు సందేశం కనబడుతుందన్నారు. దాని అనుగుణంగా విద్యార్థి తదుపరి దశ అయిన బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ చేయవలసి ఉంటుందన్నారు. ఒకవేళ విద్యార్థి ఆధార్ కనుక ఎస్ఎస్సి డీటెయిల్స్ తో మ్యాచ్ కాకుంటే దానికోసం విద్యార్థి తన ఆధార్ డీటెయిల్స్ సమీప మీ సేవ కేంద్రంలో అప్డేట్ చేయవలసి ఉంటుందన్నారు. డెమో అథెంటికేషన్లో సక్సెస్ అయిన విద్యార్థి రెండో దశ లో సమీప మీసేవ కేంద్రంలో బయోమెట్రిక్ అతేంటికేషన్ చేయవలసి ఉంటుందన్నారు. అది కూడా సక్సెస్ అయితే తదుపరి మూడోవ దశకు అప్లికేషన్ కు చేరుకుంటుందన్నారు. చివరి దశలో గతంలో మాదిరిగానే సంబంధిత సర్టిఫికెట్లను అప్లోడ్ చేసి ఉపకార వేతనాల డీటెయిల్స్ పూర్తిగా నింపి దరఖాస్తు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఒకవేళ ఆధార్ సెట్ కాకపోతే వెంటనే సంబంధిత బ్యాంకులో చేయించుకోవాలని అయితే మూడు దశలో విద్యార్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి సదరు దరఖాస్తులను తదుపరి ప్రక్రియ కోసం సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ కు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ అంతా ఈపాస్ వెబ్సైట్ నందు ఉంటుందన్నారు. జిల్లాలోని సంబంధిత కళాశాల యాజమాన్యాలు ఎస్సీ విద్యార్థులకు తగు సూచనలు చేసి వారు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కోరారు. ఇతర వివరములకు ఉప సంచాలకులు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్-%ట%3 నస్పూర్ లోని జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు.

## ఆదివాసీ గిరిజన మహిళలు దీపావళికి దండారి కోలాటం ఆడాలి.



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

బతుకమ్మ పండగ మన సంస్కృతి సంప్రదాయం కాదని, ఆదివాసి గిరిజన మహిళలు దండారి కోలాటం ఆడాలని ఆదివాసీ నాయకులు గేడం శ్రీధర్ సోమవారం జైనూర్ లో ఆయన మాట్లాడారు. ఈ విషయాన్ని సమాజ పెద్దలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదివాసి గిరిజన మహిళలు ఈ విషయంపై సహకరించాలన్నారు. మన సంస్కృతి, సంప్రదాయం కనుమరుగయ్యే అవకాశం ఉందని, డీజే సౌండ్లో అర్థం లేని పాటలకు చాలా గ్రామాల్లో సాంప్రదాయానికి విరుద్ధంగా ప్రొత్సహిస్తున్నారని అన్నారు.

## డెంగ్యూ వ్యాధితో చిన్నారి మృతి



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్:

కళ్ళ ముందు ఆడి పాడిన ఆ చిన్నారి ఇక లేదు అన్న విషయం కన్న తల్లితండ్రులతో పాటు కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ 30వ వార్డులో నివసిస్తున్న రావుల వెంకటేశ్వర్లు- రజని దంపతులకు రావుల రిషిత 10 సంవత్సరాల వయసులో డెంగ్యూ వ్యాధి బారిన పడి అకాల మరణం చెందింది. అల్లారు ముద్దుగా ఆడిపాడుతున్న ఆ చిన్నారి ఇలా డెంగ్యూ మహమ్మారి బారిన పడి మృతి చెందడం బాధాకరమని బంధుమిత్రులు, వార్డు ప్రజలు, కన్నీటి పర్యంతమయ్యారు. రిషిత మృతదేహాన్ని చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. రిషిత తండ్రి రావుల వెంకటేశ్వర్లు హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో ఓ సామిల్ నడుపుతున్నాడు. రిషిత గ్రీన్ సెడ్జ్(విపిఎస్) స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్నది. రిషిత అకాల మరణానికి పాఠశాల యజమాన్యంతో పాటు తోటి విద్యార్థులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. రిషిత మరణం పాఠశాల యజమాన్యాన్ని కలచివేసింది. తమ మిత్రులు బతుకమ్మ ఆటలు ,పాటలు మరి రెండు రోజుల్లో ఆడుకుందామని చెప్పి ఇంతలోనే పరలోకానికి వెళ్లిపోయిందని మిత్రులు కంటతడి పెట్టుకున్నారు. చిన్నారి మృతి పట్ల ఆ వార్డు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



## పాత్రికేయుడు సదానందంకు ఘన సన్మానం

జన సముద్రం దిన పత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 30,సమాజంలో పాత్రికేయ వృత్తికి ఎనలేని గౌరవంఉందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే పాత్రికేయ వృత్తిలో రాణించడం గర్వించదగిన విషయమని మంచిర్యాల జిల్లా మాజీ జెడ్పి వైఎస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ అన్నారు. టేకుల బస్తి బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం ను పురగిరి క్షత్రియ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ మెంబర్ ఆకిరెడ్డి శంకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో పురగిరి క్షత్రియ సంఘానికి సంబంధించి సామాజిక సేవలతో పాటు వివిధ రంగాలలో రాణించడం శుభ పరిణామం అన్నారు.సంఘ పటిష్టతకు సమిష్టియ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం మాట్లాడుతూ వివిధ రంగాలలో సామాజిక సేవలు అందించిన విద్యాధికులు, అనుభవజ్ఞులు, సూచనలు, సలహాలతో పురగిరి క్షత్రియ సంఘాన్ని బలపరిచేందుకు సమిష్టి కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండలం అధ్యక్షుడు తొంగల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మీస రమేష్, గౌరవాధ్యక్షుడు మొగిలి, కోశాధికారి బియ్యాల గణేష్, కాసిపేట మండలం పురగిరి క్షత్రియ సంఘం అధ్యక్షుడు ఎంబడి కిషన్, పురగిరి క్షత్రియ సంఘం నాయకులు దాసరి నారాయణ, ముత్తె సత్తయ్య బోడ కుంటి రాజలింగు, తొంగల వెంకటేష్, గొర్ల లింగమూర్తి, బియ్యాల పోషం, సంఘం యూత్ నాయకులు అచ్చే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి

### ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి.



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి ,పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన అద్భుతమైన విన్యాసాలకు అతిథులు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం గ్రాండ్ కరాటే మాస్టర్ వెంకటేశం, మాస్టర్ ఎండి జలీల్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు ,హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,ముప్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్ హుస్సేన్ ఎం.గోపాల్ రావు ,వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టవర్లపై కరెంటు లైన్ త్వరగా పూర్తిచేయాలని బి ఆర్ఎస్ నాయకులు నిరసన.



జన సముద్రం జిల్లా ప్రతినిధిఃభువనగిరి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారి కృషితో మంజూరు చేసిన మెయిన్ రోడ్డు వెడల్పులో భాగంగా హై టెన్షన్ టవర్లను నిర్మించడం జరిగింది కానీ పాత స్తంభాలను తొలగించి టవర్లపై వైర్లను బిగించవలసి ఉన్నది అదేవిధంగా భువనగిరి పట్టణం లోని తాతానగర్, ఓంకార్ నగర్, పహాడి నగర్, బంజారా హిల్స్ కాలనీ లలో గల ఇండ్ల పై నుండి గల హైటెన్షన్ వైర్లను కూడా మెయిన్ రోడ్డు పై నుండి వెళ్ళటం వలన ప్రజలకు మేలు జరగాలని గత ప్రభుత్వము మంజురు చేసిన దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి పని చేయనందుకు నిరసనగా ఈరోజు ప్రిన్స్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి అనంతరం భువనగిరి జిల్లా విద్యుత్ ఎస్సీకార్యాలయంలో అధికారులతో నష్టాన్ని తెలియజేస్తూ 15 రోజుల క్రితం ఓంకార్ నగర్ లో ఒక గృహ నిర్మాణ కార్మికుడు కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది గతంలో కూడా చాలామందికి కరెంటు షాక్ కు గురై మరణించడం జరిగినది అని తెలియజేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు 15 రోజులలో పనులు ప్రారంభిస్తామని మాట ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.



### దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొలిచెలిమ వెంకటేష్ తండ్రి కొలిచెలిమ నరసింహ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమిదాల శ్రీధర్ గౌడ్,తంతరపల్లి భాస్కర్ గౌడ్,గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,కొరిమిల్ల గణేష్ రెడ్డి,కడారి వెంకటేష్,పొగాకు పరమేష్,ఆమిదాల సౌషీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గారి కృషి అంటున్న ప్రజల మనిషి రాజన్న



జనసముద్రం జిల్లా ప్రతినిధి: చౌటుప్పల్ లోని లక్కారం క్యాంప్ కార్యాలయం నందు జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజుపాల్గొన్నారు వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తున్నారని చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.,



### హరితహారంలో మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా సోమవారం వార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి ఆరు పూవుల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..ఇంటికి ఓ చెట్టు ప్రగతికి మెట్టు అన్నారు.ప్రజలందరూ హరితహారంలో భాగం అయి వార్డుని హరితమయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయినా సబిత గోపాల్,వార్డ్ ఇన్చార్జి శబయొద్దిన్ ఆర్పీ,ధనలక్ష్మి,పావని,రమేష్ అనిత,మొగ్గ లక్ష్మి,వార్డు మహిళలు,మహిళల సంఘాలు పాల్గొన్నారు.



### పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు

వెల్దండ,అక్టోబర్,01(జనసముద్రం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు,ఇటీవల తలకొండపల్లి మండలం రావిచేడు గ్రామనికి చెందిన అంజనమ్మ అనారోగ్యానికి గురి కావడం జరిగింది గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 28,500 రూపాయల చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ మనోహర్ రెడ్డి,నాయకులు గిరి నాయక్,డొక్క లింగం,వట్టేపు కిషోర్, రమేష్, సతీష్, సుమన్ నాయక్ తదితరులు ఉన్నారు



### తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇచ్చిన పోత్నక్

జన సముద్రం జిల్లా ప్రతినిధిః యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంత్ జేండగే గారిని కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను 6 గ్యారంటీ పథకాల హామీలను అమలు చేస్తుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన కిందిస్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రతిష్టాపకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలలో భాగంగా రైతు రుణమాఫీ రైతుబంధు మహాలక్ష్మి పథకంలో భాగంగా వంట ఇంటి గ్యాస్ కనెక్షన్ సబ్సిడీ, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ, ప్రతి పేదవాడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తలపెట్టిన సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించిన అప్పటి కూడా నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టడంలో మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, అగ్రికల్చర్, చందుపట్ల సింగిల్ విండో కోపరేటివ్ బ్యాంకుల అధికారులు నిర్లక్ష్య కారణంగా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కావున ఇట్టి విషయంలో సంబంధిత అధికారులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రతి పేదవాడికి ఆరు గ్యారెంటీ పథకాలను అందాలని ఉచిత రైతు రుణమాఫీ ఎలాంటి అవాంతరాలు లేకుండా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని భువనగిరి మున్సిపాలిటీలో విద్యుత్ టవర్ల కోసం 4.5 కోట్లు రూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినప్పటి కూడా విద్యుత్ టవర్లకు వైర్లను వేయించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నివారించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది ఈకార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ వడిచర్ల శరత్ యాదవ్ దాసరి మధు హరి రాజు తదితరులు పాల్గొన్నారు



## డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి

### - రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య

జన సముద్రం జిల్లా ప్రతినిధి:కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య,రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హన్మంత్ జడేగా కు ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లందరికీ 5000రూపాయల గౌరవవేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ చెల్లించాలని అదేవిధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని. బియ్యం బస్తాల దిగుమతి హమాలీ చార్జీలు ప్రభుత్వంమే భరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన 20 పైసల కమిషన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం పది పైసలు ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 23 వరకు ఏరియల్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పట్టణంలో ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేశ్ జిల్లాఉపాధ్యక్షులు సూర్వి వెంకటేష్, ఐతరాజు యాదయ్య, జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి మన్నే యాదగిరి, యాకయ్య, సంజీవ రావు, సువర్ణ నర్సింహారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండల ల అధ్యక్ష,కార్యదర్శి లు పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గంలో జలయజ్ఞం చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

### - సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం,సైదాపూర్ గ్రామాల చెరువులకు నీరు అందిచే దిశగా జలయజ్ఞం లో భాగంగా చెరువులు,కాల్వలను పరిశీలించి అధికారుల తో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత మల్లన్న సాగర్ నుండి గండి చేరువు,సైదాపూర్ చెరువుకు నీరు విడిచిపెట్టాలని అధికారులతో మాట్లాడారు.కాల్వను సందర్శించారు.గండి చెరువుకు వెళ్లే కాలువ నుండి సైదాపూర్ గ్రామానికి వెళ్ళేందుకు మరొక కాల్వను సొంత నిధుల తో ఏర్పాటు చేసి సైదాపూర్ చెరువు నింపాలని అధికారులకు సూచించారు.అనంతరం మల్లాపూర్ గ్రామానికి వచ్చే కాల్వ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ మాజీ సర్పంచ్ బిర్లా శంకర్ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి ఉపేందర్ గౌడ్ మండల అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళా నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యపరమైన అంశాల పైన అవగాహన కల్పించడంతోపాటు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గతంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి 70 యూనిట్లను రక్త సేకరణ చేశామని పేర్కొన్నారు. ఈసారి సుమారు 100 యూనిట్ల రక్త సేకరణను చేయడానికి లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ఈ రక్తదాన శిబిరానికి మన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ రక్తదాన శిబిరంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొనడంతో పాటు వారి మిత్రులను అదేవిధంగా చుట్టుపక్కల వారిని పాల్గొనేటట్లు చేయాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారు అవుతామని అన్నారు. రక్తదానం పైన అవగాహన కలిగిన పట్టణ ప్రజలు,అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## హిందూ దేవాలయాలను వెంటనే హిందువులకు అప్పచెప్పాలి హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వెంటనే నిలిపివేయాలి

జనసముద్రం జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్:విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ మార్గదర్శక మండలి ఆదేశానుసారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా హిందూ దేవాలయాల్లో ప్రభుత్వ జోక్యాన్ని వెంటనే నిలిపివేయాలని తిరుమలలో జరిగిన అపకారంపై వెంటనే సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద నేడు ధర్నా కార్యక్రమం చేపట్టారు ధర్నాలో పాల్గొన్న పలువురు పెద్దలు కుల సంఘాల పెద్దలు దేవాలయ నిర్వాహకులు హిందూ దేవాలయాల నిర్వహణపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ ముస్లింలు మసీదులను క్రైస్తవులు చర్చలను సిక్కులు గురుద్వారాల నిర్వహించుకుంటున్నట్లు హిందువులు కూడా తన దేవాలయాలను స్వతంత్రంగా ఎందుకు నిర్వహించుకోకూడదు ప్రభుత్వాలు వెంటనే హిందూ దేవాలయ వ్యవస్థలో తమ జోక్యాన్ని నిలిపివేసి హిందువులకు సర్వహక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జోక్యాల వల్ల ఇప్పటికే లక్షలాది ఎకరాల దేవాలయ భూములు అన్యక్రాంతమయ్యాయి ఎన్నో దేవాలయాలు కనీస పూజలకు నోచుకోవడం లేదు దేవాలయాల వాణిజ్య సమూదాయాల్లో ఇతర మతస్తులు వ్యాపారాలు చేస్తూ డబ్బును అర్జించుకుంటున్నారు హిందువులు తమ దేవాలయాలకు కనీస సేవలకు చందాలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది కాబట్టి వెంటనే హిందూ దేవాలయాలను ప్రభుత్వ కబంధహస్తాల నుంచి విడిపించడానికి హిందూ సమాజం రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ కార్య అధ్యక్షులు పోల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ కోకల సందీప్ కోశాధికారి చామ రవీందర్ ఉపాధ్యక్షులు పసుపునూరి మనోహర్ బురుగు సంతోష్ రెడ్డి సహకార్యదర్శి గరిసె శేఖర్ సామాజిక సమరసత కెమోజు మల్లికార్జున చారి గోరక్ష ప్రముక్ బల్ల దుర్వాసులు పోచంగాల్లా బాబు మార్క శ్రవణ్ కుమార్ మాతృ శక్తి జిల్లా సంయోజక అరుణ జ్యోతి చీకటిమల్ల రాములు మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ చందం మహేందర్ రత్నపురం బలరాం నల్లమాస వెంకటేష్ సుర్వి శ్రీనివాస్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం రాళ్ల బండి కృష్ణ చారి పట్నం కపిల్ బింగి భరత్ కుమార్ కుండే శ్రీరాములు అయితే రాజు స్వామి సంపత్ జిల్లా ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు

### - బోనకల్ లో వృత్తి శిక్షణ తరగతులకు నిర్ణయం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 30:– మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు డిమాండ్ చేశారు. సోమవారం బోనకల్ ప్రెస్ క్లబ్ లో దేగల వేదాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్ లో ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు సమస్య పరిష్కారం కావడం ముదావహం అన్నారు. ఖమ్మం నగరంలో కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో మూడు యూనియన్లను కలుపుకుని దసరా కానుకగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రయత్నిస్తుండడం హర్షణీయం అన్నారు. బోనకల్ మండలం తో పాటు మధిర నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని కోరారు. మధిర నియోజకవర్గం పరిధిలోని అందరు జర్నలిస్టులు కలిసి భట్టి విక్రమార్క ను కలుద్దామని తెలిపారు. బోనకల్ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం నమోదును పల్లా కొండలరావు ప్రారంభించారు. ఆర్.ఎన్.ఐ గుర్తింపు ఉన్న పత్రికలవారు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. బోనకల్ లో జర్నలిస్టులకు వృత్తి శిక్షణ తరగతులను తమ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. ప్రతి జర్నలిస్టు శిక్షణ ద్వారా ప్రజలకు, ప్రకృతికి ప్రయోజనం కలిగించే వార్తను వ్రాయడం ద్వారా తమ గౌరవం పెంచుకోవాలి న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, బోనకల్ జర్నలిస్టులు శ్రీనివాస్ రాథోడ్, బాజీ షరీఫ్, మందా సత్యానందం, గౌతమ్, షేక్ బడే, షేక్ మాదార్ సాహెబ్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన బోనకల్ గ్రామ అఖిలపక్షం

బొనకాల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 30:– బోనకల్ మండలంలోని గ్రామ వోటర్ లిస్టు లోని ఓటర్ల పేర్లు ఇండ్ల సీరియల్ ప్రకారం, ఒక క్రమ పద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా ఉండుటవలన ఎన్నికల సమయంలో అఖిలపక్ష నాయకులకు, ఎన్నికలలో పోటీచేసే వ్యక్తికి ఓటర్లను గుర్తించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో 12 వార్డులు ఉంటే 12 వార్డులలోని ఓటర్లు గ్రామం మొత్తం విసిరేసినట్టుగా ఉన్నాయని, ఇప్పుడు ఉన్న వాటర్ లిస్టులో ఇంటి నెంబర్లు చాలా పాతవి అని వాటి స్థానంలో కొత్త ఇంటి నెంబర్లు నమోదు చేయాలని బోనకల్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎండిఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గిర్దవర్ గుగులోతు లక్ష్మణ్ లకు అందజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలఎన్నికల నాటికి ఓటర్ లిస్ట్ సరిచేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బోనకల్ గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, పార్టీ నాయకులు బిల్లా విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి తేళ్లూరి రమేష్ ఉన్నారు.




## బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 30:– ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం బోనకల్లు పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు అకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను సెక్టార్ పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు.



## జన్నారం బాయ్స్ హై స్కూల్ పదవి విరమణ పొందిన చందులాల్ ఉపాధ్యాయునికి సన్మాన కార్యక్రమం

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 30 జన్నారం మండలం, బాయ్స్ హై స్కూల్ లలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుడు లవుడియా చందూలాల్ ఎస్ఏ బయో సైన్స్ లో విద్యార్థులకు పాఠాలు నేర్పి ఉద్యోగ విరమణ కార్యక్రమం మండల ఎంఈఓ విజయ్ కుమార్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఉద్యోగ పదవీ విరమణ పొందిన చందులాల్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర జన్నారంలో ఉద్యోగ విరమణలో భాగంగా మండల ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పలు పార్టీలకు చెందిన అధ్యక్షులు, నాయకులు శాలువాతో సన్మానించే కార్యక్రమం పాఠశాలలో ఘనంగా జరిగింది. అదేవిధంగా ఆ పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల, బంధు మిత్రుల మధ్య ఆడంబరంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్ర్యమంలో మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ వినయ్, బిజెపి పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు మధుసూదన్, జన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజఫర్, మంచిర్యాల జిల్లా నాయకులు గుట్టం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల్లో గెలుస్తాం బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్ద యాదగిరి

### - వెల్దండ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

వెల్దండ,అక్టోబర్,01(జనసముద్రం న్యూస్)

బూత్ స్థాయిలో పార్టీని పటిష్టవంతం చేసుకుని రాబోయే స్థానిక ఎన్నికల్లో మరింత పటిష్టం చేస్తామని,స్థానిక సంస్థల్లో గెలుపు బిజెపిదేనని మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి ధీమా వ్యక్తం చేశారు,వెల్దండ మండల కేంద్రంలో రాంనగర్ కాలనీలో మండల అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు,బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. గత పది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ప్రపంచ దేశాల్లోకెల్లా మన దేశాన్ని అగ్రగామిగా నిలిపారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా మోదీ పరిపాలన చేస్తున్నారు కాబట్టే ప్రజలు భాజపా సభ్యత్వం తీసుకోడానికి ముందుకొస్తున్నారని అన్నారు, ప్రతి పోలింగ్ బూత్ లో రెండు వందలకు తగ్గకుండా సభ్యత్వం చేసి పార్టీ ని పటిష్టం చేయాలని కోరారు,బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జంగయ్య యాదవ్,బీజేవైఎం మండల అధ్యక్షుడు రవి,రామకృష్ణ, శ్రీశైలం, కమటం శివ తదితరులు పాల్గొన్నారు

# కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమలను ఉధృతం చేద్దాం.

### పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ, సాంబ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

మహబూబాబాద్ జిల్లా పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ 152వ ఆవిర్భావ దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర కార్యవర్గం అక్టోబర్ 24 నుండి 30 వరకు కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం" పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గం అధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. పిడిఎస్యు రాష్ట్ర నాయకులు దేవేందర్ అధ్యక్షతన జరిగిన సభలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ మాట్లాడుతూ.... సమాజంలో వేల ఏళ్ల నుండి పాతకపోయిన కుల సమస్య నేటికీ కొనసాగుతూ సమాజంలో మనుషుల మధ్య విభజన రేఖగా ఉంటుంది. జంతువులను ప్రేమించే మనుషులు కులం పేరుతో సాటి మనిషిని దూరంగా ఉంచుతున్నాడు. మానవత్వం వికసిల్లాల్సిన నేటి ఆధునిక సమాజంలో కుల మత సమస్యలతో నిండింది. నేటికీ కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నది పాలకులు. ముఖ్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు మతతత్వ, కులతత్వ రాజకీయాలను పెంచి పోషిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేయాలని చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అందుకు వత్తాసు పలుకుతుంది. విద్యాలయాల్లో కుల నిర్మూలన అంశాలను పాఠ్యాంశాలుగా చేరుస్తూ రేపటి భవిష్యత్ ను కుల రహిత సమాజంగా నిర్మించాలి. మతాల రంగు పూనుకున్న నూతన విద్యా విధానంను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్, పావని, పృధ్వి, వెంకటేష్, మౌనిక, పూజ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ దందా పై ఉక్కు పాదం మోపాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖయూరియా కొరత సృష్టిస్తున్న షాపులపై వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టాలిఅడిషనల్ కలెక్టర్ ను కోరినబోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాద్ అధిక రేట్లకు అమ్ముతున్న షాపుల లైసెన్స్ రద్దు చేయాలి జిల్లా అధ్యక్షులు మహబూబాద్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూరియాను బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముతూ రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విషయంపై వినతి పత్రం అందజేసిన అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లా ఈ జిల్లాలో అధికంగా ఎస్సీ ఎస్టీ బిసి వర్గాల వ్యవసాయం చేసుకుంటున్నారు. ప్రస్తుత ఈ సీజన్ లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ సంబంధిత షాపుల యజమానులు యూరియా కొరత సృష్టిస్తూ బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముకుంటూ, యూరియాతోపాటు తప్పనిసరిగా ఏదో ఒక ఫెస్టిసైడ్స్ కొంటేనే యూరియా ఇస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఆ విధంగా కొనుగోలు చేసిన కూడా ఒక్కొక్క యూరియా బస్తాలపై దాదాపు 50 నుండి 70 రూపాయలు అధికంగా డబ్బులు పసులు చేస్తున్నారు. ఈ సందర్భంలో రైతులు తప్పని పరిస్థితిలో సంబంధిత మందులు కొనుగోలు చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై స్థానిక జిల్లా వ్యవసాయ అధికారులు నామమాత్రంగా షాపులపై తనిఖీలు చేసుకుని తమకు రావాల్సిన చేతి వాటన్ని తీసుకుంటూషాపు యజమానులకు ప్రోత్సహిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి జిల్లా వ్యవసాయ అధికారులను అప్రమత్తం చేసి అధిక ధరలకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేపట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని వారికున్న లైసెన్స్ లను రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికిగాను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సానుకూలంగా స్పందించారు. లేని పక్షాన రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా వేల మంది రైతులతోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ షూటింగ్ స్పాట్ అవార్డును అందుకున్న జిల్లా... "కలెక్టర్ శ్రీధర్ చామకూరి"

### ఉత్తమ షూటింగ్ స్పాట్ గా ఎంపికైన హార్సీ హిల్స్



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 30 జనసముద్రము న్యూస్ అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం:-రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా షూటింగ్ స్పాట్ విభాగంలో ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అవార్డును అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో పర్యాటక రంగానికి సంబంధించి వివిధ విభాగాలలో ఉత్తమ పర్యాటక ప్రదేశాలకు అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బి కొత్తకోట మండలం లోని హార్సిలీ హిల్స్, సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతంగా గుర్తింపు పొంది, ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును సొంతం చేసుకుంది. అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అవార్డును ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని రానున్న రోజుల్లో ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించి ఎక్కువమందికి ఉపాధి కలిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన, ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు:- షర్మిల

**అయ్యా ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద మనుషుల్లారా...!! ఎవరిని వదలకండి, అప్పుడున్న గనుల శాఖ మంత్రిని గాని.. మాజీ సీఎం గాని.. కడప ఎంపీ.. చెప్పుకుంటూ పోతే చాలామంది ఉన్నారు...!!**

**వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా పెద్ద డొంకలు కదలాలి..!! మాజీ ఎమ్మెల్యే.., ఎంపీ.. మాజీ సిపిఓ లు.. మాజీ సీఎం..!! మైన్స్ లో పనిచేస్తున్న కడప రెడ్డి టీం.. మాజీ ఎండి బామ్మర్దులు.. ???**




అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ సెప్టెంబర్ 30 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ముగ్గురాయిని అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారంటూ ధ్వజం.. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలె కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. "ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు... నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాలను పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. మంగంపేట ఏపీఎండిసి మైన్ లో జరిగిన ఆకుతోకలు కు ఇసుక మాఫియాకు పాల్పడినటువంటి మాజీ మైనింగ్ మినిస్టర్ ని, ఎంపీని, కడప ఎంపీ ని, వర్కర్స్ లీడర్ గా ఉన్న కడప రెడ్డిని, వీళ్ళందరికీ తూర్పు కాస్తు ఉన్నా అధికారుల్ని అందరినీ బయటికి లాగి చరిత్రలో చెప్పుకునే విధంగా వీళ్లకు శిక్షణ విధించాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు..

# ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఓటు హక్కు కల్పించాలి



ప్రొద్దుటూరు జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,30

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ,అన్నమయ్య జిల్లా శాఖ తరపున పొద్దుటూరులో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వై.సత్య కుమార్ (వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ )మాత్యులు వారినీ ఘనంగా సన్మానించి అమౌంటు బహూకరించడం జరిగినది అనంతరం పలు ఉపాధ్యాయ సమస్యలైన ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఓటు హక్కు కల్పించాలని ,అదేవిధంగా గత ఐదేళ్లలో సిపిఎస్ ఉద్యోగులకు బకాయిపడిన బకాయిలన్నిటిని చెల్లించేలాగున కృషి చేయాలని ,ఈ హెచ్ ఎస్ లో భాగంగా అన్ని రెఫరల్ హాస్పిటల్స్ లో ఓపి సౌకర్యం కూడా కల్పించాలని, అదేవిధంగా ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే లాగున కృషి చేయాలని వినతి పత్రం సమర్పించి కోరటం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు ,జిల్లా గౌరవాధ్యక్షులు కె .పరుశురాం రాష్ట్ర కార్యదర్శి టి మధుమతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ .నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే కోడూరు కి నూతన తాసిల్దార్ : - మెహబూబ్ చాంద్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 30 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ మండలానికి నూతన తాసిల్దారు గా.. "మహబూబ్ చాంద్".. బాధ్యతలు చేపట్టారు, తాసిల్దారు వారు మునుపు రాజంపేట పట్టణంలో బాధ్యతలు నిర్వహిస్తూ అక్కడినుండి రైల్వే కోడూరు కి ట్రాన్స్ఫర్ అయి రైల్వే కోడూరు మండల తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించారు, విలేకరులతో ఎమ్మార్వో మాట్లాడుతూ కోడూరుకి తాసిల్దారుగా రావడం నాకు చాలా సంతోషంగా ఉంది, అంటూ చెప్పుకొచ్చారు రైతులకు గాని, ప్రజలకు గాని, ఎటువంటి సమస్యలున్నా వీలైనంత త్వరగా నే పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు..

## VRA మృతికి..!! వివాహేతర సంబంధమే కారణమా...??

### మనసిని చంపడానికి, మైనింగ్లో వాడె బాంబులను వాడడమా




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 30 జన సముద్రం న్యూస్

వైఎస్సార్ కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లిలో వీఆర్ఏ నరసింహులు మృతి చెందిన విషయం తెలిసిందే. నిద్రిస్తున్న సమయంలో నరసింహులు మంచం కింద గనులు పేల్చడానికి వాడే డిటోనేటర్లతో పేల్చి చంపినట్లు తెలిసింది. ఈ ఘటనకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు తేల్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన నరసింహులు భార్య సుబ్బలక్ష్మమ్మ వేంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

# రైతులను,రైతు కూలీలను ఆదుకోవాలి.



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,30 పంట పెట్టినా,పెట్టకున్నా, ఈక్రాప్ బుకింగ్ కు సంబంధం లేకుండా ప్రతి ఎకరాకు రూ 10 వేలు పరిహారం చెల్లించాలి... నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలిప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులవల్ల కరవు ఏర్పడడంతో దుర్భర పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. రాయచోటి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అందివ్వ లేదని, ప్రతి రైతుకూ ఒకే విడతలో రూ 20 వేలు రైతు భరోసా క్రింద వెంటనే చెల్లించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ కూడా ముగింపు దశకు వచ్చిందన్నారు. ఇప్పటి వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న వేసవిలో తీవ్ర ఇబ్బందులును ఎదుర్కోవడంతో పాటు త్రాగునీటి సమస్యలు తీవ్రంగా తలెత్తుతాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, జూలైలో వేలాది ఎకరాల్లో సాగుచేసిన వేరుశనగ పంట, ఇతర పంటలు పూత వచ్చే కీలక దశలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో పంట పూర్తిగా నిలువునా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలు పాలయ్యారని తెలిపారు. అలాగే నియోజక వర్గంలో ప్రధాన పంట అయిన వరి వేలాది ఎకరాల్లో సాగు చేయగా 45 రోజులు పాటు చినుకు పడకపోవడంతో వరి పంట కూడా పూర్తిగా ఎండిపోయి రైతులు నష్టాలునుమూట గట్టుకున్నారని వివరించారు. వ్యవసాయ బోర్లలో నీటిమట్టం అడుగంటు పోవడంతో సాగు చేసిన టమోటా ఇతర కూరగాయల పంటలు ఎండిపోవడంతో పొలాలపైనే ఈ కూరగాయల పంటలను వదిలివేశారన్నారు. మామిడి ఇతర పండ్ల తోటలు తీవ్ర వర్షాభావంవల్ల ఎండిపోతున్నాయని చెప్పారు. వర్షాలు లేనందువల్ల రైతులు పంట వేసినా, వేయకున్నా,ఈ క్రాప్ బుకింగ్ కు సంబంధం లేకుండా ప్రతి రైతుకూ ఎకరాకు రూ 10 వేలు నష్ట పరిహారం చెల్లించాలని, ఉచితంగా బోర్లు వెయ్యాలని, పండ్లతోటల రైతులకు ఎకరాకు రూ 20 వేలు చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఆలోచనలు చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ పంట నమోదు కార్యక్రమంలో వివక్ష చూపించినట్లుగా రైతులు ఆందోళ నచెందుతు న్నారన్నారు. కరవు పరిస్థితులవల్ల పంటలు వెయ్యలేని పరిస్థితులున్న నేపథ్యంలో ప్రతి ఎకరాకు పరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. అరకొర ఉన్న నీటి వసతులతో పంటలు సాగుచేసుకున్న పంటలు రాక ఎండిపోతున్నాయని, మరోపక్క పండ్ల తోటలు దెబ్బతింటు న్నాయన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఈప్రభుత్వంలో ఇప్పుడు ఎటువంటి సంక్షేమ పథకాలు పూర్తిగా అందక పోవడంతో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కొంటు న్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామా న్యులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిత్యావసర సరుకుల ధరలను వీలైనంతవరకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రతి రైతునూ,రైతు కూలీలను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.




# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, 06/10/2024 న ఆదివారం ఉదయం 9 గంటల నుండి పల్లి హెల్పింగ్ టీమ్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు సలీం 9949456267 ఒక ప్రకటనలో తెలియజేశారు ఎవరైనా రక్తం దానం చేయాలి అనుకుంటే పై నెంబర్ కి కాల్ చేసి నమోదు చేసుకోవాలి అని చెప్పాడు సలీం మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఎటువంటి వ్యాధులు లేకుండా ఆరోగ్య వంతులైనటువంటి వారు ఎవరైనా దానం చేయచ్చని తెలియజేశాడు మనం ఇచ్చే ఈ రక్తం ప్రమాదాల బారిన పడిన వారికీ తల సేమియా,క్యాన్సర్,గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు ఎన్నో విధాలుగాను, శాస్త్ర చికిత్సలను ఉపయోగపడుతుందని తెలియజేశారు, రక్తాన్ని ఇవ్వండి ప్రాణదాతలవ్వండి అని ఆయన పిలుపునిచ్చారు అలాగే ఇది రెండవ బ్లడ్ క్యాంప్ అని ఆయన తెలియజేశారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం01అక్టోబర్,2024

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల భారీ “స్వచ్ఛత” ర్యాలీ



జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,30-9-2024
పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ప్రారంభించిన “స్వచ్ఛత హి సేవ” కార్యక్రమంలో భాగంగా సెయింట్ జోసెఫ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు ఈరోజు భారీ ర్యాలీని చేపట్టారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత మరియు లక్ష్యాల గురించి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమై 2024 అక్టోబరు 2 వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు. దత్తత తీసుకున్న గ్రామం మరియు కళాశాల ఆవరణలో ఈ పక్షం రోజులలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా వివిధ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆమె అన్నారు. ఇందులో భాగంగా ఈరోజు కళాశాల నుండి జ్ఞానపురం, రైల్వే స్టేషన్ మీదుగా డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారంపై భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. దాదాపు 100 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణ, కార్యాలయం, లైబ్రరీలోని చెత్తను తొలగించి క్యాంపస్‌ను పరిశుభ్రంగా ఉంచారు. స్వచ్ఛత కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ప్రోగ్రాం ఆఫీసర్, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మరియు కళాశాల క్యాంపస్‌ను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడంలో స్వచ్ఛంద సేవలను అందిస్తున్నందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ అభినందించారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు




జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 30, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఏలూరుజిల్లా,కొయ్యలగూడెం మండలం, అంకాలగూడెం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ. నయోమి రాణి , గ్రేడ్ వన్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు,
ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఇంచార్జ్ ఈ.తులసి హాజరైనారు ఈ నెల అంతా పౌష్టికాహారం గురించి వివిధ రకాలుగా , వివిధ ప్రాంతాల్లో , ప్రజలకు అవగాహన కల్పించాము , అందరూ పౌష్టికాహారము తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. సెక్టార్ వర్కర్స్ అందరూ హాజరైయ్యారు, అనంతరం ర్యాలీ నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు , వర్కర్స్ , తల్లిలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని కారు ఢీకొని పాప మృతి



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
రాయచోటి గాలివీడు ప్రధాన రహదారిపై ఎగువ గొట్టివేడు, మచ్చ వారి పల్లె వద్ద ఆదివారం రాత్రి 7 గంటల 6 నిమిషాలకు మచ్చ రమేష్, మచ్చ కల్పన దంపతులకు కుమార్తె, హర్షిత(12) రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని కారు బలంగా ఢీకొనడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పాపను అంబులెన్స్ సహాయంతో తిరుపతి సిమ్స్ కు తీసుకెళ్లారు ఆస్పిటల్ నందు చికిత్స పొందుతూ 12 గంటల 45 నిమిషాలకు చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు ఈ వార్త విన్న తల్లి తండ్రులు, బంధువులు విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది
అక్కడినుంచి లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం చేయించి గాలివీడు పోలీసులు కేసు నమోదు చేసుకుని ఎంక్వయిరీ మొదలుపెట్టారు

## మండలాన్ని మంత్రిగారి సహకారంతో అన్ని విధాల ఆదుకుంటాం! డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా మంత్రిగారు సహకారంతో అభివృద్ధి చేసి ఎటువంటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తామని మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో త్రాగునీరు, కరెంటు, ఉచిత ఇసుక, వైద్యం, రవాణా, డ్రైనేజీ సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య కొరకు బోర్లు వేసి త్రాగునీరు సరపరా చేయడం జరజరుగుతుంది . అసంపూర్తిగా ఉన్న రాయచోటి చాగలమర్రి హైవే ను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని దానిపై మంత్రిగారు సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లతో మాట్లాడి ఇప్పటికే పనులు ప్రారంభించారని వీలైనంత తొందరగా హైవే పనులు మంత్రిగారు సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, రాజంపేటడాక్టర్ సెల్ కార్యదర్శి షఫీనాయక్, నసిరుద్దీన్, మక్బుద్, కావలి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి ఎనమల విశ్వనాథ్,నజీర్, కట్టమీద ఆంజనేయులు, సుంకర వెంకటమున, పట్టికాల రమణ, ఆదిమూలం రెడ్డి శేఖర్, గురు స్వామి వెంకటేష్, కుర్ర సునీల్ తెలుగుదేశం పార్టీకార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ యు డబ్ల్యూ జే గోకవరం మండలం నూతన కార్యవర్గం ఎన్నిక





గోకవరం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ గోకవరం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఎన్నికైంది. జగ్గంపేట నియోజకవర్గ క్లబ్ అనుసంధానంగా మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి.సత్యనందం అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఉమ్మడి జిల్లా కోశాధికారి వెలిది వెంకటరత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు అడపా వెంకట్రావు, చింతల రాంబాబు, ది.గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు హాజరయ్యారు. ఈ సంధర్భంగా వెంకట్రావు, రాంబాబు మాట్లాడుతూ సంఘం కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. వృత్తి పరంగా ఏదైనా సమస్య తలెత్తితే సంఘం పోరాడుతుందన్నారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మద్దాల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు కారసు శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మెప్పలి జయరాజు, కోశాధికారి అల్లాడ సింహాచలం,సహాయ కార్యదర్శి పెరవలి శ్యామలరావు (శ్యామ్).ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి అలమండ శ్రీనివాసరావు, యునియన్ సభ్యులు మద్దాల రాంబాబు, దుర్గ బాబు, కోనా వాసు, ఎ.హమరరాజా, వై వి సత్య నారాయణ, మహిపాల పాండు, అరసాల దొర, ఎం వెంకట రమణ, వి గుబ్బరాజు, ఎం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంక్ సేవలు ప్రారంభం

### ముఖ్యఅతిథిగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
లక్కిరెడ్డిపల్లి లో నూతనంగా ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటుచేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంక్ సేవలను రాయచోటి నియోజవర్గ టిడిపి యువ నాయకుడు, మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ మాట్లాడుతూ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు మంచి సేవలును అందించి అభివృద్ధి చెందాలని అన్నారు. రైతులకు, మండల ప్రజలకు తక్కువ రేటుతో వడ్డీ రుణాలు అందించి మండల ప్రజలు ఆర్థికంగాఎదిగేందుకు కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మదన్ మోహన్, రాజంపేట డాక్టర్ సెల్ అధ్యక్షుడు షఫీ నాయక్, ముత్తూట్ ఫైనాన్స్ బిల్డింగ్ ఓనర్ సెల్లు శ్రీనివాస్ యాదవ్, ముత్తూట్ బ్రాంచ్ ఫైనాన్స్ మేనేజర్ బండి నరేష్,కొమ్మణ పల్లి శివశంకర్, చెల్లు సురేంద్ర, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, కావలి ఆంజనేయులు, గంగమ్మ గుడి పూజారి ఆదిమూలపు రెడ్డి శేఖర్ కట్టమీద ఆంజనేయులు వట్టికాళ్ల రమణ, సుంకర రమణ, గంట వెంకటకృష్ణ టిడిపి కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరనీ పర్మినెంట్ చేయాలి

### సిఐటియు మహా ధర్నాలో సి.హెచ్.నరసింగరావు డిమాండ్






జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,30సెప్టెంబర్
రాష్ట్రంలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లోనూ, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వంటి పర్మినెంటేతర కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని సిఐటియురాష్ట్రప్రధానకార్యదర్శిసి. హెచ్. నరసింగరావు డిమాండ్ చేసారు.
నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లెన్స్ ప్రకారం సమాన పనికి సమానవేతనం చెల్లించాలని డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, ధర్నాలు చేపట్టాలని సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులతో మహాధర్నా చేపట్టింది. ధర్నాకు ముందు జివిఎంసి గాంధీవిగ్రహం నుండి ఆర్టీసి కాంప్లెక్స్, సెంట్రల్ పార్కు మీదుగా తిరిగి ధర్నా వద్దకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ధర్నానుద్దేశించి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతితక్కువ వేతనాలు ఇచ్చి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులతో పనులు చేయించుకుంటున్నారు. 1991 తరువాత సరళీకరణ విధానాల పేరుతో పర్మినెంట్ చేయటం నిలుపుదల చేసారు. శాస్వత స్వభావం కలిగిన పనుల్లోనూ పర్మినెంట్ కార్మికులు చేసే పనులన్నీ వీరితో గొడ్డుచాకిరి చేయించుకుంటున్నారన్నారని విమర్శించారు. తెల్లవారి లేస్తే నగరాన్ని అద్దంలాగా ఉంచే మున్సిపల్ కార్మికులను సైతం ఎందుకు పర్మినెంట్ చేయరని ప్రశ్నించారు.
ప్రజలనుంతకాలం వీరు ఉంటారని తెలిపారు. పర్మినెంట్ కార్మికుడు చెల్లించే బేసిక్ పే కూడా వీరికి చెల్లించడం లేదు. యజమానుల దయాదాక్షిణ్యాల మీద బ్రతాకాల్సి పరిస్థితి నేడు దాపురించింది. ఉద్యోగం ఉంటుందో లేదో అని ఆందోళన, ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాడ్యువిటీ, ఏరియర్స్, విడిఏ, రిట్మెర్మెంట్ బెనిఫిట్స్ ఏమీ వీరికి వర్తించడం లేదు. పర్మినెంట్ కార్మికుడు చేసే శాస్వత స్వభావం కలిగిన పనిని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుడు చేస్తున్నాడు గనుక పర్మినెంట్ ఉద్యోగికి వర్తించేవన్నీ వీరికి వర్తించాలని అంటే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్ ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయటంలేదు. బ్రాండిక్స్ వంటి కంపెనీల్లో ఉన్న జీతాలను తగ్గించారు. హైర్ అండ్ ఫైర్ విధానం అమలు చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యను అడ్డం పెట్టుకొని కార్మికుల శ్రమను దోపిడీచేస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దుచేయాలని డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సెప్టెంబరు నెలంతా ప్రతి పరిశ్రమ, ప్రతి సంస్థకు వెళ్ళి నాన్ పర్మినెంట్ కార్మికులను కలిసి వారిని సిఐటియు నాయకత్వం చైతన్యం చేసింది గనుక నేడు వేలాది మంది కార్మికులు రోడ్డు ఎక్కారన్నారు. తక్షణమే ప్రభుత్వం వీరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ విశాఖపట్నం లాంటి భారీ పరిశ్రమ, ప్రభుత్వరంగంలో ఉండే పరిశ్రమల్లోనే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండటం లేదని మరి ప్రైవేట్‌రంగంలో ఏరకంగా ఉంటుందో ఊహించుకుంటే భయంగా ఉందన్నారు.
సిఐటియుజిల్లాప్రధానకార్యదర్శిఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డ్కెలీవేజ్, 28డేస్, పీస్‌రేట్, ట్కెంస్కేల్, గౌరవవేతన ఉద్యోగులని ముద్దుపేర్లు పెట్టి కార్మికులకు చట్టాలను అమలు చేయకుండా, పర్మినెంట్ కాకుండా చేయకుండా చేసారని విమర్శించారు. మున్సిపల్, రవాణా, యూనివర్శిటీలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, పరిశ్రమలు ఇలా అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. తక్షణమే కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమానపనికి సమానవేతనం,26వేల జీతం అమలు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జి వి యం సి,హెచ్ పి సి ఎల్ , పోర్టు,రైల్వే,కోరమాండల్,ఆర్టిసి,విశాఖడెయిరీ,ప్రభుత్వ హాస్పిటల్స్,108, విద్యుత్, వివిధ రంగాలనుండి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటరెడ్డి, బి.జగన్, యు.రాజు,నూకరాజు, ఎం.సుబ్బారావు,పి.మణి,టి.నూకరాజు,డి.కొండమ్మ, పి.వెంకటరావు,అప్పలనాయుడు,తులసీరాంబ.అప్పారావు,కె.పెంటారావు,నరేష్,జి.అప్పలరాజు,బి.వెంకటరావు,సితాలక్ష్మి, అనసూయ, రాజకుమార్,రమణ, తదితరులు పాల్గొన్నారు

## వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాల...

### ప్రచార గోడ పత్రికలు ఆవిష్కరించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.30.
అమ్మవారి ఆశీస్సులతో...... ప్రజలందరూ శరన్నవరాత్రి మహొత్సవాలు సంతోషంగా జరుపుకోవాలి....
ప్రసిద్ధి చెందిన వేమవరం శ్రీ కొండాలమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని..... గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.
గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ మూడో తేదీ నుంచి జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాల..... ప్రచార గోడపత్రికలను గుడివాడ రాజేందర్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా దేవస్థానం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందజేయగా.... దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.
అమ్మవారి కరుణాకటాక్షాలతో శ్రీదేవి శరన్నవరాత్రి మహొత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.అక్టోబర్ నెల మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.... భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో కొండలరావు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన రావు, పెద్దు వీరభద్రరావు, చాట్రగడ్డ రవి, దేవస్థాన వేద పండితులు, దేవాదాయ శాఖ ఈవో,ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ మూడో తేదీ నుండి దసరా నవరాత్ర మహొత్సవాలు: దేవస్థాన ఈవో కందుల వేణు గోపాలరావు




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.30
పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొని ... స్వామివారు...అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి...
ఈ ఏడాది దేవాదయ శాఖ ఏటువంటి కమిటీ నియమించనందున...... దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహణ గుడివాడ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాల నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో కందుల వేణు గోపాలరావు తెలియచేశారు. దేవస్థాన ప్రాంగణంలో ఈవో గోపాలరావు మీడియాతో మాట్లాడారు....
ఈ ఏడాది ఉత్సవాలకు దేవదాయ శాఖ ఎటువంటి కమిటీలను నియమించకపోవడంతో దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో గోపాలరావు వెల్లడించారు.దేవాదయ శాఖ ఉత్సవ కమిటీ నియమించినట్లయితే వారి సహకారంతో.... దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. కమిటీ నియమించక పోవడంతో... దాతలు మరియు భక్తుల సహకారంతో శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహొత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసామని ఈవో గోపాలరావు తెలియచేశారు.
ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కమ్మరాని గుట్ట మహావిష్ణు సన్నిధిలో రాయచోటి జనసేన నాయకులు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమం

రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,30 మన మతాన్ని ప్రేమించాలి, ఇతర మతాలని గౌరవించాలి, ప్రతిమతం యొక్క పవిత్రతను కాపాడాలి అన్నదే గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతం. ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం...

పెద్ద సంఖ్యలో హాజరైన నగర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, పార్టీ శ్రేణులు...అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు సాక్షాత్తు నిలువైన తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి కారణంగా అపవిత్రం కావడంతో ఈ తప్పును ఆదిలోనే గుర్తించలేకపోయినందుకు క్షమించు స్వామి అంటూ జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న విషయం విధితమే. అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు తలపెట్టిన ఈ దీక్షకు రాయచోటి జనసేన నాయకులు తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. రాయచోటి జన సేన నాయకులు ఆధ్వర్యంలో





బండపల్లి టోల్ గేట్ దగ్గర కమ్మరాయుని గుట్ట వెలసిన మహా విష్ణువు స్వామి వారి దేవాలయంలో దీపారాధన చేసి, అనంతరం ఆలయ రుత్వికులు దైవప్రార్థనలు ఇత్యాది పూజ కార్యక్రమాలను ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాయచోటి జనసేన నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కలియుగ దైవం పట్ల భక్తి, హైందవ సంస్కృతి సంప్రదాయాల పట్ల చిత్తశుద్ధి లేని వారిని టిటిడి బోర్డు చైర్మన్లుగా నియమించడంతో ఇలాంటి అపస్రుతులు చోటుచేసుకున్నాయన్నారు. జరిగిన తప్పిదాన్ని ఒప్పుకొని పశ్చాత్తాప పడకుండా వైసిపి నాయకులు ఎదురుదాడికి దిగడం వారి కుచిత బుద్ధికి నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం కోసం తన ప్రాణాన్నైనా అర్పించేందుకు సిద్ధమని చెప్పిన తమ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాటలోనే తామందరం పయనిస్తామని రాయచోటి జనసేన నాయకులు పునరుద్ఘాటించారు. పార్టీ ఆదేశాల సందర్భంగా ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన పార్టీ సమన్వయకర్త (POC)మయాన మహమ్మద్ అలీ(పఠాన్)గారు మరియు నాయకులు చిన్నారి జయరాం, బుల్లెట్ విజయ్, రెడ్డి ప్రసాద్ నాయుడు, వెంకటేష్, భరత్, నాగేంద్ర మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# పంది' అడ్డు రావడంతో రోడ్డు ప్రమాదం టీచరుకు తీవ్ర గాయాలు

కడప,జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 30. ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లా, కమలాపురం నియోజ వర్గం , పెండ్లిమర్రి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న లక్ష్మయ్య తన విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో రోడ్డు పైకి పంది అడ్డుగా రావడంతో అతని తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడు పెండ్లి మర్రి ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తు న్నట్లు ప్రాథమిక సమాచారం.స్థానికులు వెంటనే 108 ద్వారా రిమ్స్ కు తరలించారు.



# పామిడి లో దేవుడి విగ్రహం చోరీ



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 ( పామిడి ) పామిడి పట్టణం, పరధి లో ఉన్న పెన్నానది మధ్యలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి మూల విరాట్ విగ్రహం ఆదివారం రాత్రి తెల్లవారిజాము న చోరీకి గురికావడం జరిగింది. పామిడి పెన్నానది దగ్గర ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడిని 1938 సంవత్సరం నందు మా పూర్వీకులు నిర్మించి నేటికీ నిత్య పూజలు, అభిషేకాలు, అర్చనలు, స్వామి వారికీ జరుగుతూ ఉన్నవి. ఆదివారం రాత్రి శ్రీ భక్తాంజనేయ స్వామి మూల విరాట్ గర్భగుడి తాళం పగలగొట్టి , మూలవిరాట్ని విగ్రహాన్ని తవ్వి, దొంగలించారు. ఆలయ కమిటీ అర్చకులు పామిడి పోలీస్ శాఖ వారికీ మా ఫిర్యాదు మేరక విచారణ నిర్వహించి,దోషులను శిక్షించి, విగ్రహాన్ని, దేవాలయానికి అందజేయగలని ఆలయ ధర్మకర్త సభ్యులు అరిగెల షణ్ముఖ కుమార్, తెలిపారు.దేవాలయాల పరిరక్షణకు నిఘా ఉండేలా పోలీస్ శాఖ వారిని ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పదవి విరమణ

చిట్వేలి,సెప్టెంబర్ 30వ తేదీ జనసముద్రం చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ పురుషోత్తం రెడ్డి పదవి విరమణ సందర్భంగాప్రధానోపాధ్యాయులువిధులునిర్వహిస్తున్న పురుషోత్తమ రెడ్డి సేవలు అద్వితీయమని మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు కులం కూడు పెట్టదు మతం నీళ్లు పోదు కాబట్టి మానవతా దృక్పథంతో వారికి మంచి విద్యను అందించాలని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు లక్కిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన ఈశ్వర్ రెడ్డి రూపమ్మలకు జన్మించినాడు తండ్రి ఉపాధ్యాయుడు కావడంతోఉపాధ్యాయవృత్తినిఎంతగానోప్రేమించేవాడు ఎక్కడ ఉన్నా తనదైన శైలిలో పిల్లలకు విద్యను బోధించేవాడు ఉపాధ్యాయ యూనియన్ లో కూడా అనేక పదవులు నిర్వహించాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళాశాల మంజూరైన వెంటనే ఉపాధ్యాయుల ద్వారా సమర్థవంతంగా కళాశాల ప్రచారాన్ని నిర్వహించి కళాశాలలో అడ్మిషన్లు ఫుల్ చేయించినఘనతప్రధానోపాధ్యాయులు పురుషోత్తమ రెడ్డికి దక్కుతుంది అనడంలో సందేహమే లేదు



ఆయనసౌమ్యుడు,మంచితనం,అజాతశత్రువు,మృదుస్వభావి పాఠశాలకు వచ్చిన వెంటనే తనదైన శైలిలో పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నాడు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు చిట్వేల్ లో జరిగినప్పుడు ఆయన తీసుకున్న చర్యలు విమర్శకు లు సైతం ప్రశంసించారు సమర్థవంతంగా నిర్వహించి చిట్వేలి కీర్తి ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లిన ఘనత పురుషోత్తమ రెడ్డికి తగ్గుతుంది సామాజిక స్పృహ ఆయన మనసులో జీర్ణించకపోయి ఉంది బాల్య వివాహాల పైన ప్రపంచ శాంతి కోసం పచ్చదనం పరిశుభ్రత ఇలాంటి అనేక కార్యక్రమాలలో జిల్లా పరిషత్ పాఠశాల ఉన్నత విద్యార్థులు తో ర్యాలీ నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తూ ఉండేవాడు జిల్లా పరిషత్ పాఠశాల గత సంవత్సరం వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో కూడా ఉపాధ్యాయులు తో పాటు తన కృషి కూడా ఎంతో ఉందని చెప్పక తప్పదు ఉపాధ్యాయ వృత్తిని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించేవాడు సొంత డబ్బులు ఖర్చు అయినా పర్లేదు విద్యార్థులకు న్యాయం చేయాలి అని కోరుకున్న ఎవరు సలహాలు ఇచ్చిన స్వీకరించి అవి పాఠశాలకు ఉపయోగపడతాయి అని అనిపిస్తే ఖచ్చితంగా వాటిని అమలుపరిచే సమర్థవంతమైన ప్రధానోపాధ్యాయులుగా చిట్వేలలో కీర్తి గడించాడు విద్యార్థులతల్లిదండ్రులకు ఆయన ఎంతో విలువనిచ్చేవాడు స్వాతంత్ర సమరయోధులు పుట్టిన రోజులను ఘనంగా నిర్వహించి వారి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసేవాడు ఆయన పాఠశాలకు చేసిన సేవలను చిట్వేలి మండల ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారు అనడంలో సందేహమే లేదు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈశ్వర్ రెడ్డి ఎంఈఓ లుకోదండ నాయుడు ఈశ్వరయ్య ఇన్చార్జి హెడ్మాస్టర్ ప్రసాద్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రాజు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అమలు చేయాలి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 ( పామిడి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వ్యవసాయం తర్వాత చేనేత వ్యవస్థ కానీ చేనేత కార్మికులకు, చేనేత వృత్తి పని లేక, చేసిన పనికి కూలీలు గిట్టుబాటు కాక కార్మికులు అప్పులు చేసి తీర్చలేక చేనేత కార్మికులు ఆత్మహత్యలకు, పాల్పడుతున్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ, టీడీపీ పార్టీ ప్రభుత్వ హయంలో ఐసి ఐన్ లూమ్ బార్డ్ పథకం ద్వారా హెల్త్ కార్డులు జారీ చేసి ఆరోగ్య సమస్యలు, పరిష్కరించే వారు మరియు సిరికల్చరల్ డిపార్టుమెంటు ద్వారా పట్టు రాయితీ పాసు పుస్తకాలు ద్వారా నాలుగు కేజీల ముడిసరుకు రాయితీ గా నెలకు ఒక వెయ్యి రూపాయలు, కార్మికుల బ్యాంక్ అకౌంట్ నేరుగా జమ చేసే వారు కానీ వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వము వచ్చిన తర్వాత పట్టు రాయితీ మరియు రద్దు చేసి నూతన డిజైన్ల కోసం అ వైఎస్ఆర్ నేతన్న నేస్తం పతకం పెట్టి ఇరవై నాలుగు వేలు ప్రతి సంవత్సరం కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేసేవారు నేతన్న నేస్తం పథకం, చేనేత కార్మికులకు కార్మికులకు చాలా మంచి పథకం, చేనేత కార్మికులకు చాలా ఉపయోగ పడేది టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టు రాయితీ కానీ, నేతన్న నేస్తం కాని అమలు చేయలేదు, టీడీపీ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన




హామీలు నేతన్న నేస్తం పట్టురాయితీ రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్ వెంటనే అమలు చేస్తే చేనేత కార్మికులకు పని కల్పించి కూలీ గిట్టు బాటు కల్పించి చేనేత కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుబాటు ధర విధంగా చూడాలని మా యెక్క డిమాండ్ ను మీ ద్వారా ప్రభుత్వానికి అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలియ జేయాలని కోరుచున్నాము, ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు రుసింగప్ప, పామిడి వలిపి రామాంజనేయులు, పి శ్రీరాములు, వై రమేష, కే రామాంజనేయులు, జే సూరి, సి షేక్షావలి, కే,రామాంజనేయులు కే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 01-10-2024 మంగళవారం పర్యటన వివరాలు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, కారంపూడి.

ఉదయం 10:00 గం౹౹ పేటసన్నిగండ్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఉదయం 10:30 గం౹౹ కారంపూడి పట్టణంలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లాస్థాయి కోకో పోటీలు ప్రారంభం మరియు వాసవి క్లబ్ ద్వారా విత్తనాల పంపిణీ.

ఉదయం 11:30 గం౹౹కారంపూడి పట్టణంలో రెయిన్బో స్కూల్లో మహా న్యూస్ వారి ద్వారా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ.

మధ్యాహ్నం 12:30 గం౹౹ మాచర్ల పట్టణంలో 22 వార్డు లో ఉప్పుతోళ్ల వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో

పాల్గొని చిరంజీవి ని ఆశీర్వదిస్తారని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.

# నీటి సమస్యపై ఎండిఓ కి వినతి పత్రం అందిస్తున్న సిపిఐ ఎం పార్టీ నాయకులు






జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని దొనకొండ గ్రామపంచాయతీలో గల ఎర్రబాలెంలో మంచినీటి సమస్య కొరకు సిపిఎం పార్టీ నాయకులు ధర్నా చేసి ఎండిఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. అదేవిధంగా నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని సిపిఐ ఎం పార్టీ నాయకులు ఎండిఓని కోరారు ఎర్రబాలెం మూడు ప్రాంతాలలో నీటి సమస్యలను త్రాగునీటి సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్ణ హనుమయ్య. ఎర్రగుంట్ల ప్రభాకర్. సుధాకర్. ఎర్రబాలెం గ్రామస్తులు గుడిమెట్ల దావీదు. గురవయ్య. అల్లూరయ్య ఎర్రపాలెం గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# భాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపిడివో వసంత నాయక్

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 30 పుల్లల చెరువు . మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.వసంత నాయక్ ను ఉన్నతాధికారులు నియమించారు.దొనకొండ ఎంపిడివో గా పనిచేస్తున్న వసంత నాయక్ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు బదిలీ చేశారు.ఇప్పటివరకు ఇక్కడ ఇంచార్జి ఎంపిడివో గా పనిచేస్తున్న ఏవో మరియదాసునుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు.. ఎంపిడివో వసంతనాయక్ గతంలో ఇక్కడ ఈవోఆర్డీ గా పనిచేశారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమపథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను సత్వరమే అందేలా కృషి చేస్తామన్నారు. ఎంపిపి కందుల.వెంకటయ్య,కార్యాలయ సిబ్బంది ఎంపిడివోకుస్వాగతంపలికారుఎంపిడిఓ ను శాలువాలతో సన్మానించి,అభినందనలు తెలిపారు.





# వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో దేవి నవరాత్రులు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని ఆర్యవైశ్యుల కులదైవం అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు దేవీ నవరాత్రులు జరుగుతాయని ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటి సభ్యులు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# చిట్వేలి మండల డిప్యూటీ తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన పిమోహన్ కృష్ణ




చిట్వేలి సెప్టెంబర్ 30 జనసముద్రం చిట్వేలి మండలం అనునిత్యం ప్రజలతో ప్రత్యక్ష సంబంధం సమస్యల కోసం ఎక్కువగాప్రజలు తాసిల్దార్ కార్యాలయానికి వస్తూ ఉంటారు గత కొన్ని నెలల నుంచి చిట్వేలికిపూర్తిస్థాయి అధికారులుఅందుబాటులో లేక సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతూ ఉండేది నేడు డిప్యూటీ తాసిల్దారుగా మోహన్ కృష్ణ బాధ్యతలు స్వీకరించారు నందలూరు డిప్యూటీ తాసిల్దారిగా పనిచేస్తున్న మోహన్ కృష్ణ చిట్వేలికి బదిలీ కావడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయంలో పనుల కోసం కార్యాలయం చుట్టూ ప్రజలు కాళ్లు అరిగిన తిరుగుతూ ఉండేవారు సరైన విధంగా అందుబాటులో లేక అధికారులు ప్రజలు ఇబ్బంది పడేవారు ఇకనైనా సమస్యలు తీరుతాయని సమర్థవంతమైన అధికారి చిట్వేలి కు వచ్చాడని సమస్యల పరిష్కారంలో ఆయన చొరవ ఎలా ఉంటుందో వేచి చూడాలి

# విద్యార్థినులు చదువుల్లో రాణించాలి: సిఐ ప్రభాకరరావు.



జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 30 పుల్లల చెరువు. కెజిబివి విద్యార్థినులు చదువుల్లో రాణించాలని ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రభాకరరావు అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చేరువులోని కెజిబివి పాఠశాలను సిఐ ప్రభాకరరావు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్,సైబర్ క్రైమ్,ర్యాగింగ్ లపై అవగాహన కల్పించారు.చదువుల్లో,క్రీడల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.లిల్లీ ప్రకాశవాని,ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతకు నడుం బిగించిన గ్రంథ పాలకుడు శ్రీనివాసులలు



చిట్వేల్ సెప్టెంబర్ 30 జనసముద్రం చిట్వేలు మండలంలోని ఉండే శాఖా గ్రంథాలయం పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని గ్రంథ పాలకుడు శ్రీనివాసులు తను కూడా స్వయంగా పరిసరాల ప్రాంతాలంతా శుభ్రపరచడం జరిగినది స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ పరిసరాలను శుభ్రం చేసి అక్కడున్న చెత్తాచెదారాన్ని తీసివేయటం పరిసరాల అంతా శుభ్రపరచడం జరిగినది

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పాళ్యం గ్రామం లో “స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమం




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 ( పామిడి రూరల్ ) అనంతపురం జిల్లా, పామిడి మండల పరధి లోని పాళ్యం గ్రామం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాల దగ్గర స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పరిసరరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, వంటివి ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ అధికారులు ఈఓ ఆర్డి శశికళ, మరియు పాళ్యం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎక్స్ ఎంపీపీ నారాయణ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ నారాయణ స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, సెక్రెటరీ సత్యనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్ర, గ్రీన్ అంబసీడరులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# జన్నారం పొనకల్ వాసికి ఎంబీబీఎస్ సీటు అభినందించిన ఉపాధ్యాయులు




ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం పొనకల్‌కు చెందిన దుమ్మల నాగమణి ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. నీట్‌లో రాష్ట్ర స్థాయిలో 5864 ర్యాంకు సాధించి నిర్మల్ జిల్లా వైద్య కళాశాలలో సీటు సాధించింది. పొనక్కల్ వాసి దుమ్మల ఎల్లయ్య, సరిత దంపతుల పెద్ద కుమార్తె అయిన ఈమె చిన్నప్పటి నుంచి చదువులో ఎంతో చురుగ్గా ఉంటూ మంచి మార్కులు సాధించేది.

ఒకటి నుంచి 4వ తరగతి వరకు గ్రామంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో, 5 నుంచి 10వ తరగతి వరకు నిర్మల్ కేంద్రంలోని టీఎస్ఆర్‌జీసీ(డబ్ల్యూ)లో, ఇంటర్మీడియట్ లక్షెట్టిపేటలోని టీఎస్ఆర్‌జీసీ(డబ్ల్యూ)లో చదివిన నాగమణి నీట్ ర్యాంక్ సాధించింది. ఈ మేరకు కౌన్సెలింగ్ ద్వారా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించగా, నిర్మల్ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది.

ఈ సందర్భంగాఆమెను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు

# ఏపీ మార్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 30 సోమవారం రోజు రాయచోటి పట్టణం బంగ్లా సర్కిల్ కెనరా బ్యాంక్ ప్రక్కన ఏపీ మార్ట్ యజమాని ఆరీఫ్ గారు ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు మార్ట్ ను ప్రారంభోత్సవం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతిపక్షంగా ఫెయిల్ అయిన బి ఆర్ ఎస్ పార్టీ..?




జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 30
అడవిలో ఆకలి గోన సింహంలా? పైసలకు అలవాటు పడ్డ కేటీఆర్. కాంగ్రెస్ గవర్నమెంట్ ను నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.మూసి సుందరి కరుణపైన డీ పీ ఆర్ తయారు కాలేదు అప్పుడే లక్షన్నర కోట్లు అవినీతిని విమర్శిస్తుండు.హైదరాబాద్ కు గోదావరి జలాలను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. ప్రజా అభిమానాన్ని కోల్పోయింది టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ లోక్సభ ఎన్నికల ఫలితాలు కెసిఆర్ కుటుంబానికి ప్రతిఘటన.ప్రతిపక్ష పాత్ర ఎలా వహించాల్నో చంద్రబాబును చూసి నేర్చుకోండి బి ఆర్ ఎస్ నాయకులారా.టిడిపి2004,2014,2019,2024. 15 సంవత్సరాలు అధికారాన్ని దూరంగా ఉన్న ప్రజా పోరాటలు ఎలా చేసిందో చూసి నేర్చుకోండి బి ఆర్ ఎస్ నాయకులారా?తెలంగాణ ప్రజలను పార్టీ జెండా మోసిన కార్యకర్తలను? తెలంగాణ ఉద్యమకారులను? ఏనాడు టిఆర్ఎస్ పార్టీ గౌరవించలేదు?అధికారం శాశ్వతమని గుర్రబిగిన తండ్రి కొడుకు.విజయ గర్వంతో. టన్నులకొద్దీ పొగరు?ప్రత్యర్థులను దూషించడం. అవమానించడం. ఈ పొగరు లక్షణం.పాల్స్ ప్రెస్టేజ్ లో తండ్రి కెసిఆర్ కేటీఆర్ ఆత్మ విమర్శ చేసుకోండి. నరేంద్ర మోడీని,రాహుల్ గాంధీని, చంద్రబాబు నాయుడుని. వైయస్ రాజశేఖర్ రెడ్డిని. రేవంత్ రెడ్డిని. మీరు విమర్శించిన మాటలు మర్చిపోలేదు ప్రజలు?మీత్య వలయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని విమర్శించడం మాని ప్రజా సమస్యలపై పోరాడండి అప్పుడే జనం గుర్తిస్తారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు.చంద్రశేఖర్ యాదవ్ చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

# జడ్పీహెచ్ఎస్ శనిగపురం ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
మహబూబబాద్ మండల పరిధిలో తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , శనిగపురం నందు ఎన్.ఎం.ఎం.ఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు దాశరధి శ్రీధర్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సంస్థ సభ్యులు, ఉపాధ్యాయుడు బొక్క వెంకట రెడ్డి , పిఎస్ హెచ్ఎం మంజుల ఉపాధ్యాయులు చాగంటి ప్రభాకర్ , బి .వెంకన్న, జి. వెంకన్న ,సువర్ణ , బాలు, సునీత , విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముందు చూపుతో పావులు కలుపుతున్న... మేడ విజయ శేఖర్ రెడ్డి..!!

**- వైకాపా పార్టీ, కంచుకోటలను బద్దలు కొడుతు.....**
**బాడీ ఎలక్షన్స్ కొరకు వైకాపాను క్లీన్ షిప్ చేస్తున్న “మేడా విజయ శేఖర్ రెడ్డి”...!!.**
**- ఏ పంచాయతీలో అయితే.. వైసిపి బలంగా ఉందో, ఆ పంచాయతీలో పావులు కలుపుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి...!!**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్
సెప్టెంబర్ 30 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం టంగుటూరు గ్రామంలో నేడు సోమవారం వైకాపా పార్టీ నాయకులు.. బొజ్జల ఈశ్వరయ్య మరియు అల్లబకాష్ వారి అనుచరులు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షాన దాదాపు 40 కుటుంబాల వరకు తెదేపా పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని మేడా విజయ శేఖర్ రెడ్డి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ

గత సార్వత్రిక ఎన్నికల్లో టంగుటూరు గ్రామంలో 400 పైబడి ఓట్లు మైనస్ వచ్చిందని దానిని పూడ్చాలంటే రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచును, ఎన్నికలలో ఏకపక్షంగా గెలవాలంటే, రాబోయే సార్వతిక ఎన్నికలలో నారా లోకేష్ ను ముఖ్యమంత్రి చేయాలంటే అందరినీ కలుపుకొని వైకాపా పార్టీకి రాబోయే ఎలక్షన్లలో అభ్యర్థి లేని పద్ధతిగా ఎదుర్కొంటమని టంగుటూరు గ్రామంలో ఏకగ్రీవంగా ఎంపీటీసీ సర్పంచ్ చేసి టంగుటూరుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. ఇలాగే టంగుటూరు గ్రామమే కాకుండా నందలూరు మండలాన్ని ఒక తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిర్మిస్తామని రాబోయే ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా అతను గెలపొందాలంటే ఒక నందలూరు మండలంలోని 8 వేల నుండి 10 వేల వరకు మెజార్టీని వచ్చే రీతిలో ఇప్పటి నుంచే పునాదులు వేస్తున్నామని తెలిపారు.

ఇది వారి స్వార్థం కోసం కాదని కేవలం పార్టీ మీద ప్రేమతో పార్టీ మీద అభిమానంతో ఆయన ఉన్నంతవరకు పార్టీ వెనక పడకూడదు అనే ఒక ఆశతో ముందుకు వెళ్తున్నానని వైకాపా నుండి వచ్చిన నాయకులు మాజీ ఎంపీపీ భువన, బోయిన లక్ష్మి, నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య తెర వెనక ఉండి మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.

బావజలం ఉన్న అందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో విజయడంక మోగించి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి 20 సంవత్సరాల వరకు నందలూరు మండలంలో వైకాపాను భూపాతాలానికి అనగతొక్కడానికి తెదేపా పార్టీ పునాదులు బలంగా వేస్తున్నామని తెలిపారు. మాకు ఏకైక నాయకుడు నారా లోకేష్ బాబు అని మేము రాజకీయాల్లో ఉన్నంతవరకు మేము రాజకీయాల్లో కొనసాగే అంతవరకు నారా లోకేష్ తోనే పని చేస్తామని ఆయన సారథ్యంలో కొనసాగుతామని, అది కాని రోజు వేరే పని చేసుకుంటామని రాజకీయాల్లో కొనసాగే పరిస్థితి ఉండదని తెలిపారు.

ఇది పత్రికా ముఖంగా మీడియా పరంగా వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆయన పూజించే శివుడు సాక్షిగా మాట ఇస్తున్నానని తెలిపారు. పదవులు కోసమో నా స్వార్థం కోసం నేను ఎప్పుడు రాజకీయాలు చేయలేదని మాట ఇస్తే వెనక్కి పోయే నైజం నాది కాదని, అబద్ధాలు చెప్పే నైజం నాది కాదని, ముందు ఒక మాట వెనక ఒక మాట చెప్పే పద్ధతి కాదని కేవలం పసుపు జెండా పసుపు కండువా నారా లోకేష్ ఇదే మా ఆశయం ఇదే మా పద్ధతి ముందు ముందు రాజంపేట నియోజకవర్గంలో ఇదే కొనసాగుతాదని తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని రాజంపేట ప్రజలందరూ తెదేపా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భువన బోయిన లక్ష్మీనరసయ్య, మాజీ ఎంపీపీ, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్కా యానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, తెదేపా పార్టీ నాయకులు కొండయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కొండయ్య,కడప శ్రీనివాసులు, చింతకాయలపల్లి విద్యా కమిటీ చైర్మన్ తోకల వెంకట రమణ,మునగ హరి, టంగుటూరు హరి,తోట కృష్ణయ్య, శేఖర్ టంగుటూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# రాజకీయాలకు అతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

**- పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పూర్తిగా సహకారాలు అందిస్తాం**
**- అర్హులైన అందరికీ పింఛన్లు, ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**- రాయచోటి రెవిన్యూ పెంచడానికి మున్సిపల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు**
**- రాయచోటి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 30 రాజకీయాలకతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి, అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రవాణా క్రీడాశాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఫయాజ్ భాషా అధ్యక్షతన జరిగిన రాయచోటి పురపాలక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడి 110 రోజులు అయింది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం డీఎస్సీ తో పాటు ఇతర స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని.. దసరా నుంచి రాష్ట్రంలో పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కూడా మహిళలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వాలు, నాయకులు మారినా ప్రజలకు మంచి చేసే విధంగానే ఉండాలని అదే తమ నినాదం అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాయచోటి పురపాలకలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు పురపాలక పాలకపక్షం సహకరించి ముందుకు వెళ్లాలన్నారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు, పేదలకు ఇల్లు మంజూరు చేస్తామని పురపాలకలో గత పాలనలో వచ్చిన నిధులు ఎక్కడ వెచ్చించారో కూడా తెలియని పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. వెలుగల్లి నీటి పథకం ద్వారా పట్టణానికి తాగునీరు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. పట్టణంలో రెవెన్యూ స్థలాలను గుర్తించి కాంప్లెక్స్ ల నిర్మాణానికిచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. రాయచోటి మార్కెట్ యార్డును పునరుద్ధరించడం, అన్ని వర్గాలకు సంబంధించి స్మశాన వాటికల ఏర్పాటు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో కుక్కల సమస్య ఉన్నట్లు దృష్టికి వచ్చిందని దాని పరిష్కారానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయచోటి పాత టౌను మరియు మిగిలిన చోట్ల పాత విద్యుత్తు ఉన్నాయని వాటిని తొలగించి కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని, అందరి సహకారంతో రాయచోటి నియోజకవర్గాన్ని రానున్న ఐదేళ్లలో అభివృద్ధి చేసి తీరుతానని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందుగా కౌన్సిల్ సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర మఠం అభివృద్దె మా లక్ష్యం:తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.30) జనసముద్రం న్యూస్ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు.కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి సర్వేనెంబర్ 86,87లో 5 ఎకరాల భూమి మా వడ్డెర కులానికి చెందినది.పూర్వం రాజుల కాలం నుండి 10 వ శతాబ్దం మఠాలు దేవాలయాలకు అనుబంధంగా ఉండేవి మఠాలలో ఆచార్యులువిద్యార్థులకు విద్యాబోధన చేస్తుండేవారు. మఠాలన్నీ విద్యా కేంద్రాలే కాకుండా సాంస్కృతిక కేంద్రాలుగా ఉండి ప్రజా సమస్యను పరిష్కరిస్తూ ఉండేవి

మా వడ్డెర కులస్తులు నిత్యం నక్క నారాయణ గుడిని పూజించేవారు ప్రస్తుతం వడ్డెర మట్టం మరియు నక్క నారాయణగుడిసంబంధించినభూమిఅన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో మా వడ్డెర కులానికి చెందిన ఏకైక వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి మా కులదైవం అయినటువంటి వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి యొక్క భూమిని కాపాడి తిరిగి వడ్డెర మఠానికి ఇచ్చి భూమి వడ్డెర కులానికి చెందెల న్యాయం చేయాలని గుడి నిర్మాణ అభివృద్ధి చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వల్లెపు నరసింహులు,ఓర్సు నరసయ్య,వల్లభపరశురాములు,ఒర్సుపెద్దనరసయ్య, వల్లెపు బాబు,వల్లెపు ఎల్లయ్య,శివరాత్రి మల్లేష్,వల్లెపు బూరు మల్లయ్య,పల్లపు సాయిలు,ఓర్సు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం:డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ





మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ 30 రేపాలా గ్రామం లొ SC కమ్యూనిటీ హాలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామ సభ లొ డిప్యూటీ తహసీల్దార్ గారు మాట్లాడుతూ కుల వివక్షత గురించి sc /st అట్రాసిటీ కేసులు గురించి బాల్య వివాహ ల గురించి అందరిని స్కూల్ కు పంపు మిషయమై రెండు గ్లాస్ సులు పద్దతి పై పూర్తి అవగహన కలిగించారు ఇట్టి కార్యక్రమం లొ ఎం పి డి రమేష్ దీనిదయల్ ఏ ఎస్ ఐ శ్రీనివాసరెడ్డి ఆర్ ఐ రామారావు పంచాయతీ కార్యదర్శి బ్రాహ్మారెడ్డి మండలంకార్పొరేషన్ స్పెషల్ అధికారి నాగేందర్ మరియు గ్రామ స్థాయి అధికారులు SC కాలనీ కి సంబదించిన యువత మరియు పెద్దలు పాల్గొన్నారు

# షీ టీమ్స్. టి సేఫ్ యాప్ లపై అవగాహన సదస్సు

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ ర్ధాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వరంలో మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద మేడం అనగా న మహబూబాబాద్ పట్టణంలోని పులిపాటి ప్రసాద్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థినీ విద్యార్థులకు కి షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తు పదార్థాలపై,భరోసా యొక్క విధులు అది ఏ విధంగా పనిచేస్తుంది,
ఎవరైనా ఈవిటిజంకి గురైనప్పుడు షీ టీం ని ఎలా సంప్రదించాలి పిటిషన్ ఏ విధంగా ఇవ్వాలి మొదలగు వాటి గురించి ఈ కార్యక్రమం నందు అవగాహన కల్పించినారు
అవగాహన కార్యక్రమంలో భాగంగా టి -సేఫ్ యాప్ గురించి వివరిస్తూ దీనినే క్లుప్తంగా ట్రావెల్ సేఫ్ అని పిలుస్తారని, ఈ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని వివరించారు. యాప్ ని డౌన్లోడ్ చేసుకొని లాగిన్ అవ్వగానే - మానిటరింగ్, డయల్ 100 ఆప్షన్లు కనిపిస్తాయి.




మానిటరింగ్ నొక్కి చేరుకోవలసిన ప్రదేశం, వెళు తున్న వాహనం వివరాలు అందిస్తే చాలు పర్యవేక్షణ మొదలవుతుంది. అత్యవసరమైతే 100 నొక్కితే సరి పోలీసులు అలాట్ అవ్వడమే కాదు మీ లొకేషన్ ఆధారంగా సంబంధిత పోలీస్ స్టేషన్ కు వివరాలు వెళ్తాయి.

ఐదు నిమిషాల్లో పోలీసులు మీ యొక్క మొబైల్ నెంబర్ కు ఫోన్ చేస్తారు, మీరు స్పందించకపోతే నేరుగా మీ లొకేషన్ కి వచ్చేస్తారు.
యాప్ లోనే కాదు వెబ్సైట్లోనూ ఈ సేవలు పొందవచ్చు. ప్రయాణం ప్రారంభించే ముందు వివరాలు నమోదు చేసి, మానిటరింగ్ రిక్వెస్ట్ పెట్టుకుంటే చాలు ఎలాంటి భయం లేకుండా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.స్మార్ట్ ఫోన్ లేనివాళ్ళు ప్రయాణానికి ముందు 100కు డయల్ చేసి ఐవిఆర్ ద్వారా 8 నెంబర్ ని క్లిక్ చేసి వివరాలను తెలియజేస్తే మానిటరింగ్ స్టార్ట్ అవుతది. మన యొక్క లొకేషన్ ను సెల్ టవర్ ఆధారంగా పోలీసులు గుర్తిస్తారు. రిక్వెస్ట్ పెట్టాక ప్రతి 15 నిమిషాలకు ఫోన్ ఆటోమేటిక్ సేఫ్టీ మెసేజ్ లేదా కాల్ వస్తుంది. వాటికి స్పందిస్తే మనం సురక్షితంగా ఉన్నామని పోలీసులు ధృవీకరించుకుంటారు. లేదంటే లొకేషన్ ఆధారంగా పోలీసులు మనం ఉన్న చోటుకు వచ్చేస్తారు అని విద్యార్థిని విద్యార్థులకు టి సేఫ్ యాప్ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.
స్మార్ట్ ఫోన్ ఉన్నవాళ్లు ఈ యొక్క ట్రావెల్ షేప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఈ యొక్క సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, అరుణ, పార్వతి రమేష్ ,
భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ సాహితీ మేడం మరియు భరోసా సపోర్టు పర్సన్ బేబీ గారు ,
యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ పులిపాటి ప్రసాద్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ అధ్యాపక సిబ్బంది జరీనా మేడం మరియు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
మహాబూబాబాద్ జిల్లా పరిధిలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గుమ్మడూర్ పత్తిపాక రోడ్ మంగళ్ కాలనీ యూపీఎస్సీ మహబూబాబాద్ ను సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ వంటశాలను మరియు డైనింగ్ హాల్ను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని తెలిపినారు
అలాగే వంటగదిని శుభ్రపరచుకోవాలని ఈగలు వాలకుండా చూడాలని శుభ్రమైన వేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని బాగా ఉడికించి పెట్టాలని అలాగే నాణ్యత ఉన్న కూరగాయలను ఉపయోగించాలని కోరినారు అలాగే డ్రైనేజీ పరిశీలించి శుభ్రపరచుకోవాలని మరియు మూత్రశాలలను మరియు మరుగుదొడ్లనుఎప్పటికప్పటికీ



క్లీన్ చేయించాలని తెలపడం జరిగింది అలాగే వంట వండే వారికి చేతి వేళ్లకు గోర్లు తీసుకోవాలని శుభ్రంగా ఉండి వంట వండాలని తల వెంట్రుకలు పడకుండా చూసుకోవాలని తెలిపినారు అలాగే స్టోర్ రూమ్ ను పరిశీలించి వస్తువులన్నీ శుభ్రంగా పెట్టాలని ఏమైనా పురుగులు పట్టకుండా చీమలు పట్టకుండా చూసుకోవాలని అన్ని సర్కులను సెల్ఫులలో పెట్టాలని ఏ వస్తువు పాడవకుండా చూసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో డిపిఎం ఓ వాలియా కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ స్టాఫ్ నర్స్ శృతి మరియు హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్సిబ్బంది పాల్గొన్నారు

# పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి అండగా నిలబడి 5000 రూపాయలు సహాయం చేసిన ఆర్మీ జవాన్ అమరా బోయిన లింగరాజు యాదవ్

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ 30 ఇటీవలగణపవరంగ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని రజక కులానికి చెందిన పగిళ్ల మహేశ్వరి మునగాల మోడల్ స్కూల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతూ అనారోగ్యంతో మృతి చెందింది మహేశ్వరిది చాలా నిరుపేద కుటుంబం తమ్ముడు గణపవరం హైస్కూల్లో చదువుతున్నాడు నాయనమ్మ వయోభారంతో ఉండడంతో పగిళ్ల సాయి భార్గవ్ జీవితం ప్రశ్నార్థకంగా మారింది ఇట్టి విషయాన్ని తెలుసుకుని గణపవరం గ్రామానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని పాకిస్తాన్ బోర్డర్ ఉరి సెక్టార్ లో పనిచేస్తున్న ఆర్మీ జవాన్ అమరబోయిన లింగరాజు యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మండల బిజెపి అధ్యక్షుడు భద్రం రాజ్ కృష్ణ ప్రసాద్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ చేతుల మీదుగా సోమవారం నాడు ఆ కుటుంబానికి 5000 రూపాయలు అందజేసి మాట్లాడుతూ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సద్ద కోటి వీరయ్య ఆ కుటుంబానికి అండగా ఉన్నందుకు అభినందించి మాట్లాడుతూ భవిష్యత్తులో భరోసాగా ఉంటానని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను కూడా తల్లిదండ్రులు లేని అనాధనినని కానీ నా పెదనాన్న పెద్దమ్మలలు అమరబోయిన వెంకట్ నారాయణ మల్లమ్మలు చారదీస్తే వారిదగ్గర ఉండి కష్టపడి చదివి ఆర్మీలో ఉద్యోగం సంపాదించానని



అన్నారు పేదల కష్టాలు తనకు తెలుసునని దేశ రక్షణతో పాటు ప్రజాసేవలో ముందుంటానని ఆర్మీ జవాన్ లింగరాజు యాదవ్ విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా సహాయం ఫౌండేషన్ చైర్మన్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సద్ద కోటి వీరయ్య మాట్లాడుతూ ఆర్మీ జవాన్ లింగరాజు యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆ కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజు గ్రామంలో ఉద్యోగస్తులు ఎన్నారైలు యువత బయటి ప్రాంతాల వారు కూడా సహాయం చేయడం వలన ఆపాపకుటుంబానికి1,35,000బియ్యంసమకూరా యని ఆ డబ్బులను గ్రామ పెద్దల సమక్షంలో ఆ కుటుంబం పేరిట ఫిక్స్ లు డిపాజిట్ చేస్తామన్నారు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఆ కుటుంబనికి సహాయం అందించే విషయంలో పాత్రికేయ మిత్రులు వివిధ కథనాలు ప్రచురించడం ద్వారా ఇంతటి సహాయం అందిందని వారికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రతి గ్రామంలో అన్ని కులాలలో పేదవారు అనాధలు ఉన్నారని వారిని ముందే గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ఆ కుటుంబాల పట్ల గ్రామస్తులు పెద్ద మనసు చేసుకొని సహాయం చేయాలని వేడుకున్నారు ప్రతి గ్రామంలో చైతన్యం వచ్చి సహాయం చేస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఆయన అన్నారు మనం జన్మించినప్పుడు తీసుకుని వచ్చేది ఏమీ లేదని మరణించేటప్పుడు తీసుకొని పోయేది ఏమీ లేదని అనివార్యముగు ఈ విషయం నందు ప్రతి ఒక్కరు పదిమందికి సహాయం చేసి బతకాలని పిలుపునిచ్చారు ఏ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఆరాధ్య ఫౌండేషన్ సహాయం ఫౌండేషన్ అండగా ఉంటామన్నారు బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ సహకారం మరువ లేనిది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నెమ్మది దేవయ్య గోపి గౌడ్ మహేష్ యాదవ్ చెవిరాల పోతులూరి చారి మణికంఠ ఆంజనేయులు వినోద్ నరేష్ శీను చంద్రావు లింగరాజు రామకృష్ణ తదితరు యువకులు పాల్గొన్నారు

# చిగురుమామిడిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు..
# ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి...

చిగురుమామిడి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్30:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు ఆశించాలని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆకాంక్షించారు. రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని



గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మండల నాయకుడు మకు శ్రీనివాస్ రెడ్డి,చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరంమఠం శివప్రసాద్,నాయకులు పెనుకుల తిరుపతి,బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్, సన్నిల్ల వెంకటేష్,బోయిని శ్రీనివాస్, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, దేశిని రాజయ్య,నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా, పెసరి మొగిలి, బొట్ల రవి, బోయిని శంకర్,నిలుగొండ దశరథం, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు, వచ్చిన సమయపాలన ఉండదు

**- ఇష్టరాజ్యంగా మున్సిపల్ అధికారుల తీరు**
**- బిజెపి కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జి కవ్వా వేణుగోపాల్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్30:
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పేద ప్రజల యొక్క మిషన్ భగీరథ నీళ్లు అందని ద్రాక్షగా మారాయని,20రోజుల నుండి సరిగా రానటువంటి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని మిషన్ భగీరథ అధికారులు మరియు మున్సిపల్ అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫిర్యాదు చేసినట్లు బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇష్టానుసారంగా మిషన్ భగీరథ నీళ్లు వదులుతున్నారని మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మున్సిపల్ కమిషనర్ కు, అధికారులకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. పేదలు మాత్రం మిషన్ భగీరథ నీళ్లపై ఆధారపడేటువంటి వారికి అందని ద్రాక్షగా మారినాయని ఎప్పుడు వస్తాయో ఎప్పుడు పోతాయో తెలవనటువంటి పరిస్థితి ఉందని వచ్చిన మూడు నాలుగు ఐదు లేక పది



బిందెల లోపల వస్తున్నటువంటి మిషన్ భగీరథ నీళ్లు మిషన్ భగీరథ యందు రోజువారిగా ఇస్తామన్న ప్రభుత్వము యొక్క మాటలు నీటిమూటలేనా అని అన్నారు. రెండు మూడు రోజుల్లోగా మిషన్ భగీరథ నీళ్లు సమయపాలన పాటిస్తూ సమయానికి మీరు వచ్చే విధంగా చేయకుంటే బికేపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే మున్సిపల్ నిర్లక్ష్యం వల్ల మిషన్ భగీరథ నీళ్లు కలుషితమై త్రాగరాకుండా రావడం జరుగుతుందని దీనిపై వెంటనే అధికారులుస్పందించినీటిపరీక్షలు జరిపి ప్రజారోగ్యాలతో చెలగాటమడదని కోరారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్జిఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్30:
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్ కొరకు ఆటల పోటీలను హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇష్టంతో తమకిష్టమైన ఆటల పోటీల్లో పాల్గొనడం ద్వారా మానసికంగా దృఢంగా రాబోయేసమస్యలను ఎదుర్కోవటానికి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి,దొడ్డి శ్రీనివాస్,హుస్నాబాద్ సహకార సంఘం చైర్మన్ బోలిశెట్టిశివయ్య,టిపిసిసిమెంబర్ కేడం లింగమూర్తి,వెన్న రాజు, మహేందర్ పిఈటిలు,నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ వారి ఆర్థిక సాయం

జనసముద్రం సెప్టెంబర్ 30: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన ఎద్ల మాధవ్ యాదవ్ ఇటీవల మరణించడం జరిగింది. స్థానిక ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మాధవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10,500/- రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సూదిని రాజేందర్‌రెడ్డి,జహంగీర్‌బాబా,బద్దెలవెంకటయ్య,సైదులు, కృష్ణయ్య,బాదమోనితిరుపతయ్యగౌడ్,వెంకటేష్,నరసింహ,



బుష్పాక బాలయ్య,కేశవులు తదితరులు పాల్గొన్నారు.


# దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ జిట్టా మల్లారెడ్డి దశదినకర్మలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రతిభ కేంద్రంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం అలుగునూర్ కరీంనగర్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు తేదీ: 30.09.2024 న మహిళా ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులుతో అట్టహాసముగ నిర్వహించడము జరిగినది. విద్యార్థినీ విద్యార్థులు బతుకమ్మను పేర్చి ఆట పాటలతో బతుకమ్మ ఉత్సవంలా నిర్వహించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# బీమా చెక్కు అందజేత



చొప్పదండి సెప్టెంబర్ 30(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలోని కేడీసీసీ బ్యాంకులో అకౌంట్ కలిగిన ఆర్నకొండ గ్రామానికి చెందిన ఎల్లాల ఆదిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆదిరెడ్డి కెడిసిసి బ్యాంకులో ప్రధానమంత్రి బీమా యోజన పథకం ద్వారా 436 రూపాయలు ప్రీమియం కట్టడంతో భీమ ప్రయోజనం ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి అట్టి చెక్కును నామిని అయిన ఆదిరెడ్డి భార్య ఎల్లాల మంజులకు బ్యాంకు మేనేజర్ మనోజ్ కుమార్ సూపర్వైజర్ చంద్ర రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ రాకేష్ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎఫ్ఎల్సి అనిల్ కుమార్ బ్యాంకు సిబ్బంది సౌజన్య కళ్య శ్రీభాను ఖాతాదారులు పాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 30 వ వార్డ్ ఏరియాలో ప్రత్యేక వైద్య శిబిరం సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ వో

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి
డెంగ్యూ వ్యాధి లక్షణాలతో రక్త కణాలు తగ్గి నిన్న రాత్రి మృతి చెందిన హుజురాబాద్ పట్టణంలోని 30వ వార్డుకు చెందిన చిన్నారి రావుల రిషిత(10) ఇంటి సమీపంలో చెల్పూర్ పిహెచ్ సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రావుల రిషిత కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల 50 ఇళ్లల్లో ప్రజల రక్త నమూనాలు సేకరించారు. వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించి దోమల వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రిషిత రక్త కణాలు తగ్గి వైరల్ ఫీవర్ తో చనిపోయిందని డెంగ్యూ వ్యాధిగా ఆమెను పరీక్షించిన వైద్యులు నిర్ధారించలేదని, ప్రజలందరూ డెంగ్యూ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు తెలిపారు.



ఈ కార్యక్రమంలో చెల్పూర్ వైద్యాధికారి మధుకర్, వైద్యురాలు డాక్టర్ జరీనా, హెల్త్ ఎడ్యుకేటర్ టి ప్రతాప్, హెల్త్ సూపర్వైజర్ కే సత్తయ్య, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క



ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 30
ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఆదివాసి గిరిజన రైతుల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై ఇరువురు చర్చించారు. గూడాలకు, తాండాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు వాహనాలు ఇప్పించాలని సుగుణక్క కోరారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కుమ్రాం కొటేశ్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సెద్మకి ఆనంద్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అరిఫ్ ఖాన్, జిల్లా కార్యదర్శి ఆసిఫ్, మహిళా అధ్యక్షురాలు అనసూయ, మండల నాయకులు రమేష్ రాథోడ్ . ఆడే సునీల్ , అనిత,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన సీనియర్ అసిస్టెంట్ కు ఆత్మీయ వీడ్కోలు

మహబూబాబాద్ జిల్లా,గంగారం
జనసముద్రం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 30
గంగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా వివిధ ప్రాంతాలలో పని చేసి గంగారం నూతన మండలం ఏర్పడినప్పటి నుండి విధులు నిర్వర్తిస్తున్న కే ధనలక్ష్మి ఈ రోజు తన పదవి కాలం పూర్తి కావడంతో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా గంగారం రైతు వేదిక లో మండల ప్రజా పరిషత్ సిబ్బంది మరియు గంగారం గ్రాడ్యుయేట్ కమిటీ ఆధ్వర్యంలో ధనలక్ష్మి దంపతులకు శాలువా కప్పి పూల బొక్కి అందించి ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఇంత కాలం తమ సేవలను అందించినందుకు ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యూట్ కమిటీ సభ్యులు ఎదల్లపెల్లీ శంకర్ మంథోజు ప్రకాష్ వంశి సురేష్. తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గంగారం మండల విలేఖర్ల సంఘం అధ్యక్షులు బుర్కా యాదగిరి ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓ అప్పారావు కార్యదర్శి రాములుకారొబార్మోల్కంశ్రీకల తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశ్ పబ్లిక్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలోని ఆకాశ్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు ఈకార్యక్రమంలో బాగంగా కరస్పాండెంట్ స్వప్న మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతిక అని పిల్లలకు తెలియజేసారు ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సంజీవ్ మహేందర్ నవీన్ మరియు ఉపాధ్యయబృందం పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 30
సోమవారం రోజున ఉట్నూర్ మండలంలోని అందోలి ఎక్స్ రోడ్ సమీపంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై నుండి కింద పడ్డాడు తీవ్ర గాయాలతో పడి ఉన్న అటువైపుగా ఉట్నూర్ నుండి కేస్లాపూర్ వెళ్తున్న ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్, గాయాలతో ఉన్న క్షతగాత్రుడి చూసి ఆసుపత్రికి తరలించారు మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యేని చూసి అక్కడి ప్రజలు స్థానికులు ఆకర్షితులయ్యారు.



# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి






జనసముద్రం చిన్నంబావి/సెప్టెంబర్ 30
కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన వీపనగండ్ల మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై రాణి వివరాల ప్రకారం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన పరమేష్ తన మొక్కజొన్న పంటకు రక్షణగా పొలం చుట్టుముట్టు కరెంట్ షాక్ పెట్టాడు. వల్లభాపురం పెద్ద తాండకు చెందిన నారాయణ విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృత్యుడికి భార్య,ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు కి సంపూర్ణ మద్దతు ప్రకటించిన నిసా మరియు వడుప్స

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 30
ఆదిలాబాద్, మెదక్ నిజామాబాద్ మరియు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ట్రస్మా రాష్ట్ర సలహాదారులు, ప్రముఖ విద్యావేత్త యాదగిరి శేఖర్ రావు కి నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయెన్స్( నిసా)జాతీయ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ తమ సంపూర్ణ మద్దతును యాదగిరి శేఖర్ రావుకి ప్రకటించిన ధ్రువీకరణ పత్రాన్ని నిసా జాతీయ ఉపాధ్యక్షులు శ్రీజె. యస్. పరంజ్యోతి ఈరోజు మామునూర్ లోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో వడుప్సా జిల్లా అధ్యక్షులు అంకటి.. వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశం లో అందజేయడం జరిగిందిలి
ట్రస్మా రాష్ట్ర సలహాదారులు, యాదగిరి శేఖర్ రావు గారు ఒక సాధారణ కరస్పాండెంట్గా రాష్ట్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ మరియు ప్రైవేటుఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా పోరాటం చేసి అందరి మన్ననలు పొందడంజరిగిందని,వారుఎన్నోసంవత్సరాలుగా,తమ అమూల్యమైనటువంటి సమయాన్ని సంఘానికి మరియు సంఘ సభ్యుల శ్రేయస్సు కొరకు అందించి సంఘ సర్వతోముఖాభివృద్ధికి పాడి పాటుపడిన సందర్భంగా వారి సేవలను గుర్తించి ఈ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినట్లు నిసా జాతీయ ఉపాధ్యక్షులు



డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి తెలిపారు.
అలాగే లిట్రస్మా వడుప్సా వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారులు ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ట్రస్మా రాష్ట్ర సలహాదారులుగా రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ప్రైవేటు టీచర్ల మరియు విద్యా సంస్థల కరస్పాండెంట్ ల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సమస్యల సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సంఘ శ్రేయస్సుకు ప్రైవేటు ఉపాధ్యాయుల మరియు విద్యా సంస్థల శ్రేయస్సుకు ఎన్నో రకాల జీవోలను మార్పించడంలో ఎనలేని కృషి చేసినందుకు , వారు చేసిన విశిష్ట సేవలను గుర్తించి ట్రస్మా వడుప్స మరియు హడుప్స కమిటీలు సంయుక్తంగా వారికి సంపూర్ణ మద్దతును తెలిపి వారి విజయానికి దోహదపడతామని హామీ ఇవ్వడం జరిగింది.
అనంతరం వడుప్స వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ. వీరస్వామి మరియు హడుప్స జిల్లా సలహదారలు టి.బుచ్చిబాబు గాను, కోశాధికారి శంకర్ , వారి నిస్వార్థ సేవకు మరియు కృషికి గుర్తుగా సంపూర్ణ మద్దతును ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. అదేవిధంగా వడుప్స వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆడేపు శ్యామ్ తమ పూర్తి మద్దతు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో వడుప్సజిల్లా గౌరవ సలహాదారు నడిపెల్లి వెంకటేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్ హడుప్స జిల్లా సలహాదారులు తక్కలపెల్లి..
బుచ్చిబాబు జిల్లా కోశాధికారి శంకర్ , వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సతీష్ , జిల్లా కన్వీనర్ సంఘ వెంకటరాజం కిలా వరంగల్ మండల అధ్యక్షులు ముక్కర రవీందర్ , వరంగల్ మండల అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, కార్యదర్శి దాసి సతీష్ మూర్తి , కోశాధికారి గోపు ప్రవీణ్ కుమార్ , వరంగల్ మండల కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్ ,కోశాధికారి కూరపాటి మోహన్ మరియు జోన్ నాయకులు విశ్వనాథం, శరత్ ,రాజు, శ్రీనివాస్, చక్రపాణి, కుమార్ స్వామి ఇంకా పలువురు పాల్గొన్నారు.

# ఏకశిలలో విద్య సంస్థలో ముందస్తు బతుకమ్మ సంబరాలు. ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కమీషనరేట్ షీ టీం కె.సుజాత.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్30:
ఏకశిలాహైస్కూల్పెంబర్తిహసన్ పర్తి, హనుమకొండ నందు ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.
విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు,బంతి,చామంతి, గునుగు,గోరంట తో సహా రకరకాల పూలతో బతుకమ్మలనుఅలంకరించిఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు
ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కె.సుజాత,అనురాగ్ హెల్పింగ్ హాండ్ సొసైటీ చైర్మన్,కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కె అనితా రెడ్డి పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.
తెలంగాణ పండుగలు మనిషికిమనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవి అని కావున మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందు తరం కూడా






తెలియాలంటే పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలియజేశారు.
ఈ సందర్భంగాఅతిథి బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక,బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగని తెలిపారు.
ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షీ టీమ్స్ కమిషనర్ కె.సుజాత అతిథి మాట్లాడుతూ ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులపాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు
అనురాగ్ హెల్పింగ్ అండ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కే.అనిత రెడ్డి తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈపండుగజరుపుకుంటున్నారు.
ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒకచోట చేరి ఆడి పాడి సంతోషంగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ ఒకటే అని చెప్పడం తెలంగాణకే గర్వకారణం
ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్స్ జి సువిజా రెడ్డి,ఎం జితేందర్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ కే స్వర్ణరాజు,ఉపాధ్యాయునిఉపాధ్యాయులుతల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి,**
**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
మహబూబాబాద్ జిల్లా పరిధిలో సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు, ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5,



ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు,
అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,
మండలాలప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,
క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు,
విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,
ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు,
ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి 25 కేజీ ల రైస్ బ్యాగ్ ఆర్థిక సాయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం మోట్ల గూడెం గ్రామనికి చెందిన సురబాక వెంకటయ్య స్వర్గస్తులైనారని తెలుసుకోని వారు మనసు చెల్లించిపోయి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని దృఢసం కల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షక రాజు సురబాక వెంకటయ్య ఈ యొక్క కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు రేపు అనగా 1 -10-2024 మంగళవారం రోజున సురబాక వెంకటయ్య గారి దశదిన కర్మలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు చేయుతగా25 కేజీ ల రైస్ బ్యాగును వితరణగా ఆర్థిక సహాయం అందజేశారు వారితోపాటు తాటి



స్వామి సురబాక వెంకన్న ఏప నాగేశ్వరరావు తాటి ముత్యాలు తాటి పాపారావు తాటి రాములు చింత బాటయ్య సురభాక వరదయ్య తాటి లక్ష్మీనారాయణ చింత శ్రీరాములు సురబాక జంపన్న అల్లెంకృష్ణ తాటి కృష్ణ తాటి గణేష్ తాటి వెంకన్న చింత ప్రవీణ్ పులాసం రవి గ్రామ పెద్దలు యువకులు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పుడు వాటికి అవసరమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి కోర్టులో కేసులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య పోలీసు శాఖవారిని కోరినారు.





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పుడు వాటికి అవసరమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి కోర్టులో కేసులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య పోలీసు శాఖవారిని కోరినారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు, కాని కేసుకు అవసరమైన సాక్ష్యాలను సరైన విధంగా సేకరించి కోర్టులలో బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) %–% పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ %–% పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతి ని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. అట్రాసిటీ కేసుల్లో అవసరమైన కుల ధృవీకరణల జారీ లో చాలా వరకు జాప్యం జరుగుతుందని, అలాకాకుండా వీలైనంత తొందరగా ధృవీకరణలను జారీ చేయాలనిరెవెన్యూ అధికారులను కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఛైర్మన్ స్పష్టం చేశారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులు వారి వారి సమస్యలను ఛైర్మన్ కు విన్నవించుకోగా, ఛైర్మన్ స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి కోటిరెడ్డి, బాలానగర్ డిసిపి సురేష్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఏస్సి,ఏస్టి కమీటీ మెంబర్లు వెంకటేష్, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# చింతపల్లి మండల కేంద్రంలో ఏసీబీ దాడులు
## అనిశకు చిక్కిన పశువైద్యాధికారి



సెప్టెంబర్ 30 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలో పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న జి జే పాల్ 6000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు...

పశువులకు బ్యాంకు లోన్ పదిలక్షల కోసం, హెల్త్ సర్టిఫికెట్ కోసం నసర్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతును కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ ఆరోగ్య ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడానికి రైతు వద్ద నుంచి 8 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా, 6000 రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని ఆ లంచం డబ్బులు పశు వైద్యాధికారి జిజే పాల్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు నేడు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఈ తనిఖీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎసిబి డిఎస్పీ జగదీశ్ చంద్ర, ఇన్స్పెక్టర్లు వెంకట్రావు, రామారావు పాల్గొన్నారు. విచారణ అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించారు

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ కుమారుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని పోనుగొడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిముత్యం లక్ష్మీ నారాయణ కుమారుడు ముత్యం శ్రావణ్ మరణించగా వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ,డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరంఅనారోగ్యసమస్యలవల్ల బాధపడుతున్నటువంటి ముత్యం లక్ష్మీనారాయణ కుమారుని చికిత్స నిమిత్తం కు పాలుమార్లు ఆసుపత్రులలో వైద్యం అందించిన లాభం లేకుండా పోయింది ఇంత చిన్న వయసులో 25 మరణించడం ఆ యొక్క కుటుంబానికి తీరనిలోటని చింతించారు వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి అన్నవేళలా ప్రభుత్వం అండదండగా నిలుస్తుంది అని అధైర్యపడవద్దని భరోసానిచ్చారు... కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు గూడూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యూత్ అధ్యక్షులు పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ జడ్పిటిసిలు, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram